

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

గురువారం 13-3-2025 పేజీలు 14

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## విశాలాక్షి నగర్ లో భారీ అక్రమ నిర్మాణం

విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్ :



విశాఖ నగరంలో జీవీఎంసీ పరిధిలో భారీ అక్రమ నిర్మాణాలు యాధేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. నియంత్రించే జీవీఎంసీ కమిషనర్ లేకపోవడంతో ప్రజాప్రతినిధులు దళారులుగా మారి, అధికారులకు ముడుపులు అప్పగించి, దర్జాగా అక్రమ నిర్మాణాలు, అనధికార అంతస్తులు నిర్మించి రెండు చేతుల సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టీడీఆర్ పేరుతో భారీ అక్రమ నిర్మాణం చేపట్టినా... అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడ్డం లేదు. అదనపు అంతస్తు నిర్మాణంతోపాటు నిబంధనలకు విరోధంగా సెల్లార్ నిర్మాణం, గ్రౌండ్ ఫ్లోర్ లో కమర్షియల్ మెట్ల నిర్మాణం సాగుతుందని స్థానికులంతా పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారు. జీవీఎంసీలో ఓ ప్రజాప్రతినిధి సిఫారసు చేయడంతో అధికారులు పిడికెడు ముడుపులు తీసుకుని వదిలేశారు. జోన్ 2 పరిధిలో హనుమంతు వాక జంక్షన్ విశాలాక్షి నగర్ వైపు రహదారి ఆనుకొని భారీ అపార్ట్మెంట్ నిర్మాణం నిబంధనలు ఉల్లంఘించి నిర్మిస్తున్నారు. ఆపై కమర్షియల్ కాంప్లెక్స్ సైతం నిర్మాణానికి సిద్ధమయ్యారు. కనీసం షట్ బాక్స్ కూడా పాటించలేదు. ఈ నిర్మాణంలో, బి ఏ నెంబర్ 1086/5337/బి / జెడ్ 2//2021 గల నిర్మాణంకు అనుమతి తీసుకున్నారు.

### ఎన్నికల మేనిఫెస్టోలోని..

## హామీలు అమలు చేయాలి

- ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన కింద 4,000 కోట్ల బకాయిలు
- 3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- వైసీపీ యువత పోరు ర్యాలీ
- జిల్లా కలెక్టర్కు మాజీ మంత్రి అమర్ నాథ్ వినతి





విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్ :

ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను అమలు చేసి ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన 4,000 కోట్ల బకాయిలను, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని మాజీ మంత్రి

..మిగతా 2లో

## సారా రహిత జిల్లాగా మార్చాలి

### ఫిర్యాదులకోసం టోల్‌ఫ్రీ నెంబరు 14405 - జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 12 , మేజర్ న్యూస్ :

సారా రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. నాటు సారాకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు 14405కు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఎపి ప్రభుత్వ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవోదయం 2.0 కార్యక్రమం అమలులో భాగంగా కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో నాటుసారా నిర్మూలన సమన్వయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తమ గ్రామంలో ఎక్కడా సారా తయారీ గానీ, వినియోగం గానీ జరగడం లేదని అన్ని గ్రామాల్లో పంచాయితీ తీర్మాణాలను తీసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసిన తరువాత, ఇప్పటికే సారా తయారీ, వినియోగం

..మిగతా 2లో

## పారిశుధ్యం పాటిద్దాం.. స్వచ్ఛ సమాజం ఏర్పాటుచేద్దాం

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 12 మేజర్ న్యూస్ :

పారిశుధ్యాన్ని పాటించి స్వచ్ఛ సమాజాన్ని ఏర్పాటు చేద్దామని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్





పిలుపునిచ్చారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ సి ఎం వరకు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ స్వచ్ఛ

..మిగతా 2లో

## త్వరలో నవోదయం కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కలెక్టర్ సుడి గాలి పర్యటన



పాదరు, మార్చ్ 12, మేజర్ న్యూస్ :

పాడేరు మండలంలోని పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సుడి గాలి పర్యటన జరిపారు. ముందుగా అయినాడ గ్రామాన్ని సందర్శించి అక్కడ జల జీవన్ పనులను, సచివాలయ భవనం, రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. సచివాలయంలో ఎపి ఫైబర్ నెట్ సరిగా పనిచేయడం లేదని గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ఐదు వేల లీటర్ల నీటి సారధ్యం గల ట్యాంక్ ను గుర్తించి దానిని అవసరమైన ప్రాంతానికి తరలించి వినియోగం లోకి తీసుకు రావాలన్నారు. గ్రామంలో ఎక్కువగా సారాయి వల్ల మగ వారు చనిపోతున్నారని గ్రామంలోని మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా త్వరలోనే నవోదయం పేరుతో సారా నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని, మహిళలు సహకరించాలని కోరారు. రాయిపాలం గ్రామం సందర్శించి జల జీవన్ పనులు, రహదారి పనులు పరిశీలించిన కలెక్టర్ రహదారిని మే నెలాఖరులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. జే జే ఎం కింద మంజూరైన రూ.4.50 లక్షలుతో వెంటనే పైపులు కొనుగోలు చేసి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు.
రహదారి నిర్మాణంలో ఫారెస్ట్ క్లియరెన్స్

..మిగతా 2లో

### అనకాపల్లి నూకాంబిక

## జాతర ప్రత్యేక అధికారిగా శోభారాణి

### ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
### విశాఖలోని కనకమ్మ
### ఆలయ ఈవోకు ప్రత్యేక అధికారాలు



అనకాపల్లి, మార్చి 12, మేజర్ న్యూస్

అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మల మూల పుటమ్మ అనకాపల్లి నూకాలమ్మతల్లి జాతరకు రంగం సిద్ధమైంది. ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 27వరకు నెల రోజుల పాటు అమ్మవారి జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో జాతర ప్రత్యేక అధికారిగా దేవదాయ శాఖ తరపున విశాఖలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవో, సీనియర్ అధికారి కె. శోభారాణిని నియమిస్తూ ఆ శాఖ అదనపు కమిషనర్ చంద్రకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. నుకాలమ్మ పండగను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇదిలా ఉంటే శోభారాణి నిత్య కృషీవలురు. పని సంకల్పించారంటే అది పూర్తయ్యేవరకు నిద్రపోరు. ఇప్పటికే అరసవల్లి దేవస్థానం సహా పలు ఆలయాల జాతరకు ఆమె ప్రత్యేక అధికారిగా పని చేశారు. నూకాంబిక జాతర పూర్తయ్యేవరకు శోభారాణి ఆ భాద్యతలే చూడాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

### పేదల గృహ నిర్మాణాల కోసం

## అదనపు ఆర్థిక సహాయం

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్ :

జిల్లాలో అసంపూర్తిగా ఉన్నఇళ్ల నిర్మాణంపూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం వినియోగించుకొని ఇంటి నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లబ్ధిదారులకు గృహాలు మంజూరై వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నలబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలియజేసారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే

..మిగతా 2లో

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను

## చిత్తశుద్ధితో నిర్వహించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
### పరిసరాల శుభ్రత, టెర్రాస్ గార్డెనింగ్, తడిపొడి చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచన

విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని, సత్ఫలితాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రతి మూడో

..మిగతా 2లో

### ప్రభుత్వ భూములు ఆన్‌లైన్

## త్వరితగతిన పూర్తి చేయాలి

### పార్వతీపురం సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ
### ప్రజా సమస్య పరిష్కార వేదిక సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
### పలు రికార్డులు పరిశీలించిన సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ



గరుగుబిల్లి, మార్చి12,మేజర్ న్యూస్:

ప్రభుత్వ భూములు ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని పార్వతీ పురం సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయమును బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా తహసిల్దార్ పి బాలను ప్రభుత్వ భూములు ఆన్ లైన్, తది తర వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అసు తోష్ శ్రీవాస్తవ

..మిగతా 2లో






## పారిశుధ్యం పాటిద్దాం.. స్వచ్ఛ సమాజం ఏర్పాటుచేద్దాం

(మొదటి పేజీ నుంచి)

సుందర పార్వతీపురం, పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం దుష్ప్రభావాల నినాదాలతో సాగింది. ఆర్ సి ఎం వద్ద జరిగిన సభా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్యం అత్యావస్యమన్నారు. పారిశుధ్యతతో ఆరోగ్యం ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. మంచి సమాజానికి పారిశుధ్యం తప్పనిసరని తద్వారా మంచి ఆరోగ్యం రావడం కాకుండా ఉత్పాదక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. సమాజం ససంపన్నం అవుతుందని ఆయన చెప్పారు. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేశంలోనే పార్వతీపురం మన్యం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలపాలని ఆయన కోరారు. పారిశుద్ధ లోపంతో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అవగాహన లేకపోవడం కూడా ప్రధాన కారణంగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో పలుచోట్ల ప్రబలుతున్న వ్యాధులకు పారిశుధ్య లోపం ఉందని గుర్తించడం జరిగిందని, క వాటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల జీవనశైల్లో మార్పులు అవసరమని ఆయన స్పష్టం చేశారు. బాగా కాచి చల్లార్చిన నీటిని తాగడం అలవాటు చేసుకోవాలని అన్నారు. వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం వలన అనేక రుగ్మతలు నుండి దూరంగా ఉండవచ్చని ఆయన చెప్పారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం జిల్లాగా తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటు చేసుకోవడం పర్యావరణానికి మంచిదని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వలన జీవరాశుల మనుగడకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని ఆయన అన్నారు. పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ స్వచ్ఛ సమాజం సమాచారం ప్రతి ఒక్కరికీ చేరాలన్నారు. పార్వతీపురం, సాలూరు లలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ లు మంజూరు అయ్యాయని అన్నారు.స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున రావు మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని ఆయన కోరారు. సంతలు వంటి ఎక్కువ మంది గుమిగూడే ప్రదేశాలలో సామాజిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సుందర పార్వతీపురం ప్రతిజ్ఞ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా పరిషత్ ల డిప్యూటీ సిఇఓ లు వరసగా ఆర్ వి రామన్, సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్ తిరుపతి నాయుడు, జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్ కృష్ణ వేణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ కన్సల్టెంట్ శ్రీనివాసన్, స్వచ్ఛ సుందర పార్వతీపురం ప్రతినిధి పద్మజ, పట్టణ ప్రముఖ వైద్యులు ద్వారపురెడ్డి రామమోహన్ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బడే నాగభూషణ రావు, ఘన, ద్రవ వనరుల నిర్వహణ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోలోని..
## హామీలు అమలు చేయాలి



(మొదటి పేజీ నుంచి)

గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసన తెలియజేస్తూ యువత పోరు పేరుతో జిల్లా పరిషత్ జంక్షన్ నుండి ర్యాలీగా వైసీపీ నాయకులు శ్రేణులు బుధవారం ఉదయం బయలుదేరారు. అయితే పెద్ద ఎత్తున పోలీసులకు చేరుకొని ర్యాలీని అడ్డు కున్నారు. దీంతో పోలీసులకు వైసీపీ శ్రేణులకు మధ్య తోపులాట అనంతరం వారంతా జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని, గేటు బయట నిరసన చేపట్టారు. ఇక్కడ కూడా పోలీసులు అడ్డుకోవడంతో మాజీ మంత్రి అమర్నాథ్, మేయర్ హరి వెంకట కుమారి, కన్నబాబు, మాజీ ఎమ్మెల్యేలను, కొంతమంది వైసిపి నాయకులను పోలీసులు కలెక్టర్ కార్యా లయంలోకి అనుమతించారు. అమరనాథ్ నేతృత్వంలో వారు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిక ప్రసాద్కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ పై మూడు ప్రధాన డిమాండ్లతో వినతిపత్రం కలెక్టర్కి అందజేశామని తెలిపారు. ప్రభుత్వం హామీలు ఇచ్చి, విస్మరించడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. యువతకు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్లో కేటాయింపులు లేవని, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు వచ్చాయి అంటే అది జగన్మోహన్ రెడ్డి కృషి అని కొనియాడారు. ప్రైవేటుకు అప్పచెప్పకుండా మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. బాబు షఢ్యరిటీ భవిష్యత్ గ్యారెంటీ అని ఇప్పుడు మోసం గ్యారెంటీ అన్నట్టు ఉందని ఎద్దేవా చేశారు. తమ పార్టీ ఆవిర్భావం నాడు ప్రజల సమస్యలపై పోరాడుతున్నాం అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తూ, ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమాన్ని పోలీసుల ద్వారా ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. ప్రజా పోరాటాలు చూసి చంద్రబాబు ఎందుకు వణికిపోతున్నాడన్నారు. జగన్ హయాంలో విద్యార్థులకు అనేక పథకాలు అందించామని, విద్యార్థులకు హాల్ టికెట్స్ వస్తాయో రావో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రభుత్వ పరిధిలో మెడికల్ కాలేజీలను జగన్ తీసుకొస్తే సిగ్గు లేకుండా బాబు వాటిని అమ్మాలని చూస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో లోకేష్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎన్ని ఆంక్షలు పెట్టినా ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్షం వైసీపీనే అంటూ ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, కేకే రాజు, తిప్పల దేవన్ రెడ్డి, మల్ల విజయప్రసాద్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో

## సారా రహిత జిల్లాగా మార్చాలి

(మొదటి పేజీ నుంచి)

జరుగుతున్నట్లు గుర్తించిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, అదుపు చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అబ్కారీ శాఖతోపాటు పోలీసులు, అటవీశాఖ కూడా నాటు సారా తయారీపై నిఘా పెంచాలని సూచించారు. అటవీ ప్రాంతంలో ఎక్కడైనా సారా తయారీ జరిగితే, దానికి అటవీశాఖదే బాధ్యత అని స్పష్టం చేశారు. అటవీ, పోలీసు, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా విస్తృతంగా తనిఖీలను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే నాటుసారా తయారీదార్లపై ఉన్న కఠిన శిక్షలు, వినియోగించే వారికి కలిగే అనర్థాలను వివరిస్తూ గ్రామస్థాయిలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. విద్యార్థులను అవగాహన కలిగించి, వారి ద్వారా తల్లితండ్రులకు చైతన్యం కలిగించాలని చెప్పారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా గ్రామాల్లో వీటివల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రచారం చేయించాలన్నారు. జిల్లాను సారా రహితంగా మార్చడంలో అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కోరారు. నవోదయం 2.0 కు సంబంధించిన గోడపత్రికలను, స్టిక్కర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రచార రథాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎక్సైజ్ సహాయ కమిషనర్ పి.రామచంద్రరావు మాట్లాడుతూ, జిల్లాలో నవోదయం కార్యక్రమం అమలు, నాటుసారా తయారీ తదితర అంశాలను వివరించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ బి.శ్రీనాథుడు, అటవీశాఖాధికారి కొండలరావు, డిఈఓ మాణిక్యంనాయుడు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిఆర్‌డిఏ ఏపిడి సావిత్రి, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో నవోదయం కార్యక్రమం



(మొదటి పేజీ నుంచి)

ఇవ్వాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. కొన్ని రహదారుల నిర్మాణాలలో కాంట్రాక్టర్లు మధ్యలో పనులు వదిలేసి పోతున్నారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కాంట్రాక్టర్ల నమోదు ఆధారంగా వారి ట్రాక్ రికార్డు డాటా తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. ఫార్మసీని మందుల స్టోరేజ్ గదిని, పరిశీలించారు. కాలం చెల్లిన మందులను ముందుగానే గుర్తించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ సరిగా లేకపోవడమై అసంతృప్తి వ్యక్త పరచిన కలెక్టర్ స్వీపర్ ప్రసాద్ పై మండిపడ్డారు. అంబులెన్స్ కోసం చిన్న షెడ్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మలకపాలెం బాలుర ఆశ్రమ పాటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విధ్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల రైటింగ్ సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థులు ఆంగ్లం కర్సివ్ రైటింగ్ ను మెచ్చుకొని ఆంగ్ల ఉపాధ్యాయులు రామారావు ను అభినందించారు. బి.డి గ్రేడులలో ఉన్నవారిని ఎ. బి గ్రేడులకు తీసుకురావాలని, వారిపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల పక్కనే కూర్చుని అత్యంత శ్రద్ధగా శిక్షణను విన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బి, డి గ్రేడులలో ఉన్న విద్యార్థులు వెనుక బడటానికి గల కారణాలతో రిజిస్టర్ నిర్వహించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఆదేశించారు. బెస్ట్ ప్రాక్టీసెస్ ను గుర్తించి ఒకరికి ఒకరు షేర్ చేసుకొని అవలంభించాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో గ్రామీణ నీటి సరఫరా ఇఇ కే. జవహర్ కుమార్, హౌసింగ్ పిడి బి. బాబు, గిరిజన సంక్షేమ డిడి ఎల్ రజని, ఎఇ దుర్గా ప్రసాద్, తహసిల్దార్ త్రినాధరావు నాయుడు, ఎంపిటిసి ఎర్రయ్యమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గృహ నిర్మాణాల కోసం
## అదనపు ఆర్థిక సహాయం

(మొదటి పేజీ నుంచి)

లక్ష్యంలో భాగంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయుటకు ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలుచొప్పునఅదనపు మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ప్రస్తుతం 17,749 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 13,548 మంది లబ్దిదారులకు 70.04 కోట్ల రూపాయలుఅదనపుఆర్థిక సహాయం అందచేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 13,687 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను
## చిత్తశుద్ధితో నిర్వహించాలి

(మొదటి పేజీ నుంచి)

శనివారం చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణపై బుధవారం ఉదయం తన ఛాంబర్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒక్కరోజు చేసి సరిపెట్టే విధంగా కాకుండా కొనసాగింపు ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. అజెండా అంశాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మెగా క్లీనింగ్ డ్రైవ్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందామని పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అంకితభావం ప్రదర్శించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో ఈ నెల మూడో శనివారం స్వచ్ఛందంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ఆసుపత్రుల్లో చేపట్టే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో, కార్యాలయాల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి ఫోటోలు, ఇతర నివేదికలు సీపీవో ద్వారా నివేదించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సీపీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, ఏమైనా సందేహాలు ఉంటే ఆయన్ని సంప్రదించాలని చెప్పారు. టెర్రాస్ గార్డెనింగ్, తడిపొడి చెత్త నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అధికారులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విజయవంతంగా నిర్వహించాలని, అందరినీ భాగస్వామ్యం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆన్‌లైన్
## త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ నుంచి)

మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు తెలియజేసిన సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. దల్లైవలస గ్రామంలో చేపడుతున్న భూముల రీసర్వేలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండ ల తహసిల్దార్ పి బాల, రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాద రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురం ఎస్సీ కాలనీ
## అంగన్వాడీ సెంటర్లో
### గర్భిణీలకు బాలింతలకు పుట్టిన పిల్లలకు వ్యాక్షన్



గొలుగొండ మార్చి 12 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలో అంగన్వాడి సెంటర్లో సచివాలయం ఏఎన్ఎం ఆర్ మాణిక్యం పుట్టిన పిల్లలకు 45 రోజులు పోలియో రాకుండా పోలియో చుక్కలు వేయడం విరియాసనాలువాంతులు అవ్వకుండా వండోస్ ఓ పి వి ఇంజక్షన్ ఇవ్వడం అనంతరం వ్యాధినిరోధిక టీకాలు వేయడం గర్భిణీలకుబాలింతలకు పోషకాలుగురించి తెలిపారుఏఎన్ఎం ఆర్ మాణికం బివిసత్యనారాయణ ఎం ఐ పి హెచ్ ఈ ఓఆశ వర్కర్స్ నూక రత్నం వరలక్ష్మి అంగడి టీచర్ ఎంమంగతాయి ఆయా ఎస్ గంగమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా వైసీపీ ఆవిర్భవ దినోత్సవాలు




నరసన్నపేట మార్చి 12 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలకే ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందన్నారు...

**వైసిపి హయాంలో కార్యకర్తలకు భరోసా కల్పించడమే లక్ష్యం.. ధర్మాన కృష్ణ చైతన్య....**

నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్.. పోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడారు.. కూటమి ప్రభుత్వం కేవలం వైసీపీ నేతలపై, కార్యకర్తలపై దృష్టి సారించి కేసులు పెట్టేందుకు ముందుకు వెళుతుందని దీనిని ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.. ఇటీవల కాలంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లను, వెలుగు కార్యాలయంలో సిసిఎఫ్లను తొలగిస్తున్నారని దీనిని ప్రతిఘటిస్తామని ఆయన స్పష్టం చేశారు..

## సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో
## పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు

పరవాడ, మార్చి 12, మేజర్ న్యూస్:

విద్యార్థుల్లో క్రీడా పోటీలు విద్యార్థులకు ఎంతో శక్తినిస్తాయని వీటి ద్వారా దేహదారుర్యంతో పాటు చురుకుగా ఉండేందుకు ఉపయోగపడతాయని ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ అన్నారు .బుధవారం పరవాడ మండలంలో గల పాఠశాలలు ఇస్లాంపేట14 పాఠశాలల నుండి 500 మంది విద్యార్థులకు కోకో వాలీబాల్ త్రోబాల్ కబాడీ అథ్లెటిక్స్ పోటీలను ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులతో నిర్వహించారు ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు అనంతరం పాఠశాల క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే పాఠశాలలకు ఉచితంగా ఆయా క్రీడా కిట్లను పంపిణీ చేశారు క్రీడ వ్యాయామ ఉపాధ్యాయులకు ట్రాక్ షఉట్లు, కాప్ లు అందించారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో పాటు ఏజీఎం హెచ్ఆర్ డిపి పాత్ర సి ఎస్ ఆర్ అధికారి కే ప్రకాష్ రావు పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గృహ నిర్మాణాల కోసం
## అదనపు ఆర్థిక సహాయం
### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

విశాఖపట్నం, మార్చ్ 12, మేజర్‌న్యూస్ :

పేదలు నిర్మించుకునే ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడిరచారు. బుధవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం వివరాలు తెలిపారు. పీఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో 24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారులకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులు యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ పత్రికా సమావేశంలో హౌసింగ్ పి.డి సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఉన్నత స్థానం



ఆమదాలవలస రూరల్, మార్చి 12, మేజర్ న్యూస్

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు దాసరి నారాయణరావు అన్నారు. ఆమదాలవలస మండలం వెదుర్లవలస గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో కష్టపడి చదువుకుంటే జీవితం బాగుంటుందని విద్యార్థులకు సూచించారు. గురువులు చెప్పిన పాఠాలు నేర్చుకుని మంచి భవిష్యత్తును అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం చిన్నారులు చేసిన డాన్సులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిని, పూర్వపు విద్యార్థి రావాడ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, పాఠశాల చైర్మన్ ఇందిరాబాయి, పాత్రుని నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

### -ఆమదాలవలసలో వైసీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహణ



ఆమదాలవలస, మార్చి 12, మేజర్ న్యూస్

పేదలకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ ఆవిర్భావ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పరిపాలనలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమించారన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రారంభమైన జగన్ ప్రయాణం, కోట్లాది ప్రజల మన్ననలు పొందే స్థాయికి చేరుకుందని ఆయన తెలిపారు. వైఎస్ జగన్ సీఎం గా ఉన్నప్పుడు రాష్ట్రంలో సంక్షేమ పాలన కొత్తదారులు తొక్కిందని, దేశంలోనే తొలిసారి సంక్షేమ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. వృద్ధుల పెన్షన్ పెంపు, పేదల ఇళ్ల స్థలాల పంపిణీ, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన, రైతు భరోసా, కాపు నేస్తం, వాహన మిత్ర, మత్స్యకార భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు చేకూర్చారని తెలిపారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని వివరించారు. ఆమదాలవలసలో నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. 30 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు, 35 వేల తల్లులకు అమ్మ ఒడి, 25 వేల మందికి ఇంటివద్దే పింఛన్ అందించే కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేసారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో మరలా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు జరగాలని ప్రజానీకం అందరూ ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, రాష్ట్ర కార్యదర్శి కే వి జి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పార్టీ నాయకులు ఖండాపు గోవిందరావు, బెవర మల్లేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట

### -ఆమదాలవలస నియోజకవర్గంలో అదనంగా లక్షలు క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు అనుమతి -ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషితో రైతులకు లబ్ధి

ఆమదాలవలస, మార్చి 12, మేజర్ న్యూస్



ఆమదాలవలస నియోజకవర్గంలో రైతుల నుంచి లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు అదనంగా సేకరించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయము నుంచి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి మీ వద్ద నిల్వా ఉన్న ధాన్యం కొనుగోలులావాదేవీలు చేసుకోవాలని తెలియజేశారు. పొందూరు మండలంలో 35,000 క్వింటాలు, ఆమదాలవలస మండలంలో25,000 క్వింటాలు,బూర్జ మండలంలో 25,000 క్వింటాలు, సరుబుజ్జిలి మండలంలో 15,000 క్వింటాలు అదనపు ధాన్యం కొనుగోలుకి ప్రభుత్వం నుండి అనుమతి లభించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. కోటని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో రైతులు వరి కుప్పలు పెట్టడంతో ప్రస్తుతం వరినూర్పులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. ఇటువంటి సమయంలో ధాన్యం కొనుగోలు చేసి వారికి తగిన మద్దతు ధరను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలో విక్రయాలు జరపాలని సూచించారు.

## పేదలకు ప్రభుత్వ వైద్యం అంద నట్టైతే ఆందోళన తప్పదు.

### -ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ క్లినికల్స్ వైద్య సేవలు విరమించు కోవాలి.

కొత్తూరు మార్చి 12(మేజర్ న్యూస్ )

ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు పేదలకు ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా గా అందించకుండా ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహించు కొంటున్నారని సిపియం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కొత్తూరు , సీతంపేట ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు ప్రభుత్వ వైద్యసేవలు విస్మరించి ప్రైవేట్ క్లినిక్ పెట్టుకొని వ్యాపారం చేయడం దుర్మార్గమైన చర్యని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేస్తూ కాల్ డ్యూటీ లు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో నామమాత్రపు విధులు నిర్వహిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లా, శ్రీకాకుళం ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ప్రభుత్వ వైద్య సేవలు అందక కొత్తూరు మండల ప్రధాన కేంద్రంలో లో గల ఆర్ యం పి పై ఆధార పడవలసి వస్తోందాని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు సమయ పాలన చేయడం లేదని, సాయంత్రం వేళ ల్లో దర్శనం ఇస్తున్న ప్రభుత్వ డాక్టర్లు ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు ఎప్పుడు అందిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. జిల్లా అధికార యంత్రాంగం ఆసుపత్రులపై నిత్యం తనికీలు లేకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని సిర్ల ఆరోపించారు.వైద్యులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని,లేకుంటే ప్రజలు పక్షాన సిపియం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు

## నిరంతరం ప్రజలతోనే వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ

### -15వ పార్టీ అవిర్భావ వేడుకల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, మార్చి 12, మేజర్ న్యూస్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంటుందని ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో పార్టీ కార్యాలయంలో 15వ అవిర్భావ వేడుకలను బుధవారం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ జంక్షన్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ స్థాపించి 15 ఏళ్లు అవుతుందని, 14 ఏళ్ల వైయస్సార్‌సీపీ ప్రయాణంలో మొదటి రోజు నుంచి, ఈ పార్టీ పుట్టింది కష్టాల్లో నుంచి ప్రజల కష్టాలను వైయస్సార్‌సీపీ తమ కష్టాలుగా భావించిందన్నారు. ప్రజల తరపున వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్ కింద ప్రతి అడుగులోనూ పోరాటం చేస్తూ వస్తోందన్నారు.వైయస్సార్‌సీపీ ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా ఉంటుందని, వారికి ఎప్పుడు కూడా అండగా నిలబడుతుందన్నారు. ప్రజల తరపున ఎప్పుడూ గొంతుకై, వారికి అండగా ఉంటుందని అన్నారు. పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, పార్టీ నాయకులు ఖండాపు గోవిందరావు, బెవర మల్లేశరరావు, దుంపల శ్యామలరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన యస్ సి వర్గీకరణ చేయండి.

### -కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ లో రెల్లి కులస్తులు రాస్తా రోకో.

కొత్తూరు మార్చి 12(మేజర్ న్యూస్ )

జనాభా ప్రాటీపదికన యస్ సి వర్గీకరణ చేపట్టాలని కోరుతూ మండల కేంద్రమైన కొత్తూరు లో బుధవారం సాయంత్రం రెల్లి కులస్తులు రాస్తా రోకో చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్రస్తుత వర్గీకరణ లో రెల్లి కులస్తుల కు ఒక శాతం చాలాదని ఆర్థికంగా, విద్య ఉద్యోగ రంగాలలో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆ కుల సంఘ నేతలు అన్నారు. ఆర్థికంగా చూస్తే పూర్తిగా వెనుక బడి ఉన్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందడం లేదని, రెల్లి కులస్తులు వెనుకబాటు తనం పోడానికి జనాభా ప్రాతిపదిక యస్ సి వర్గీకరణ చేపట్టాలని సంఘ నేతలు లోకొండ లక్ష్మణరావు, గుమ్మయ్య అన్నారు.

## వైభవంగా వాసవీ కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

### -యాగశాలలో ఘనంగా పూర్ణాహుతి కార్యక్రమం-పాల్గొన్న ప్రజాప్రతినిధులు





నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ఆలయంలో గవ్యాంతర పూజలు, మార్జనలు వేదపండితులు నిర్వహించారు. 7.30 గంటలకు చండీహోమం జరిపించారు. 10.39 గంటల సుముహూర్తంలో యంత్రబింబస్థాపన, ప్రాణప్రతిష్ఠ, కళాన్యాసములు, మహాకుంభ నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమం జరిపించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చిక్కాల సాంబశివరావు, కడగల ఆనంద్ కుమార్, లెంక అప్పలనాయుడు, సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, చిక్కాల సుమతి, చిక్కాల సంతోష్ కుమార్, నల్లి శ్రీను, కనకల హైమావతి, కలిశెట్టి కన్నం నాయుడు, భోగాపురపు రామకృష్ణ, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, పంచాది కిరణ్, చిక్కాల రవి, ముడిమంచి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ఈనెల 15న మండల సర్వ సభ్య సమావేశం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, మార్చి 12, మేజర్ న్యూస్:

ఈనెల 15వ తేదీన ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశమును నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశమునకు మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు చెందిన ఎంపీటీసీలు, కో ఆప్టే సభ్యులు, సర్పంచులు, మండల అధికారులు శనివారం ఉదయం 11 గంటలకు హాజరు అవ్వాలని ఆయన కోరారు

## జాతీయ రహదారిపై 64 సిసి కెమేరాలు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ -10 హిట్ అండ్ రన్ కేసులకు కమిటీ ఆమోదం



విజయనగరం బ్యూరో, మార్చి 12 , మేజర్ న్యూస్ :

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, కారణాలను గుర్తించేందుకు జాతీయ రహదారిపై 64 సిసి కెమేరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. హిట్ అండ్ రన్ జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జరిగింది. విజయనగరం డివిజన్‌లో గుర్తుతెలియని వాహనాలు ఢీకొని మృతిచెందిన, క్షతగాత్రులుగా మారిన మొత్తం 10 కేసులపై సమగ్రంగా చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హిట్ అండ్ రన్‌కు సంబంధించిన కేసులు ఏవీ పెండింగ్లో లేకుండా వెంటవెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే సమావేశం నాటికి మొత్తం పెండింగ్ కేసులన్నిటినీ పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో మొత్తం 34 కిలోమీటర్ల మేర ఉన్న 16వ జాతీయ రహదారిపై 64 సిసి కెమేరాలను ఏర్పాటు చేసేందుకు రూ.5లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిని అమర్చే పని వేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లు, నేరాలు జరిగే చోట్లను దశలవారీగా అన్నిచోట్లా సిసి కెమేరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికోసం సమగ్ర సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్‌పి సౌమ్యలత, ఇన్‌ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి, డిటిఓ మణికుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ జీవనరాణి, ఆర్‌డిఓలు, డిఎస్‌పిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అంతా వైఫల్యమే

### - వైకాపా ఆవిర్భావ సభలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ విమర్శ - పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బడ్డుకొండ - ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బడ్డుకొండ



పూసపాటిరేగ, మార్చి 12,మేజర్ న్యూస్:



ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన తెదేపా జనసేన భాజాపా, కూటమి ప్రభుత్వం అన్నిటా వైఫల్యం చెందిందని నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఘాటుగా విమర్శించారు. వైకాపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పూసపాటిరేగ పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలో వైకాపా పార్టీ జెండాను పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ బుధవారం ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు, సమక్షంలో కేక్ ని కట్ చేసి జగన్ ప్రభుత్వం పేదరిక అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వన హామీలను కూడా అమలుచేసి సంక్షేమ రారాజుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. తెదేపా, జనసేన, భాజాపా కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చేక గాలికి వదిలేసారంటూ విమర్శించారు. ప్రజలను వంచించి,మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి వైకాపా ప్రభుత్వానికే పట్టం కడతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, మండల వైస్ ఎంపీపీలు రమేష్, చంటి రాజు, నడిపేన రమణ, సీతారాం, శ్రీరాములు, ఎంపీపీ ప్రతినిధి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి జనార్ధన రావు, త్రినాధ రావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వ చర్యలు భేష్

### -పూసపాటిరేగ మండలానికి మోడల్ స్కూల్, భోగాపురం మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయాలి-అసెంబ్లీలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి



నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్:

మహిళా సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భేష్ అని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి కొనియాడారు.బుధవారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో మహిళ సాధికారత అంశంపై కీలక ప్రసంగం చేశారు. డ్వాక్రా గ్రూపులకు మహిళ ఎంటర్ ప్రైజెస్ ను ప్రోత్సహిస్తున్నప్పటికీ కొంతమంది మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించలేదని వారికి చేయూత అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. ఫొటో స్టూడియోస్, ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ ఫార్మింగ్, పెరటి కోళ్ల పెంపకం వంటి వ్యాపారాలను ప్రారంభించి మహిళలు ఆర్థిక అభివృద్ధిసాధించొచ్చని చెప్పారు. దీనికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలని చెప్పారు. మహిళలను ప్రోత్సహిస్తే అన్ని రంగాలలో రాణిస్తారని చెప్పారు. పూసపాటిరేగ మండలానికి మోడల్ స్కూల్, భోగాపురం మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అభ్యర్థించారు.అలాగే విశాఖపట్నం-భోగాపురం ఐటి కారిడార్ లో కొత్త వ్యాపారవేత్తలకు ఆధునిక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఐటి శాఖ మంత్రి లోకేష్ ని కోరారు. యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ ఇస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవంనకు తరలి రావాలి.
## -జనసేన మండలశాఖ అధ్యక్షురాలు కృష్ణ వేణి నాయుడు పిలుపు.



**మెరకముడిదాం మార్చి 12 మేజర్ న్యూస్**

ఈనెల 14 వ తేదీన పిఠాపురం లో జరుగు జనసేన రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవం ను జయప్రదం చేయాలని మెరకముడిదాం జనసేన మండల పార్టీ అధ్యక్షురాలు రౌతు. క్రిష్ణ వేణి నాయుడు పిలుపు నిచ్చారు. మెరకముడిదాం మండల జనసేన పార్టీ వీర మహిళలు, పార్టీ నాయికులు, కార్యకర్తలు తో పాటు చీపురుపల్లి నియోజకవర్గం నుండి వీర మహిళలు, నాయుకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని బుదవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కృష్ణ వేణి నాయుడు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన రాష్ట్ర ఆవిర్భావం 11 వ దినోత్సవం మార్చి 14న పిఠాపురంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంనకు నియోజకవర్గంలో గల నాలుగు మండలాలు జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని కృష్ణవేణి నాయుడు కోరారు.

## ప్రభుత్వ భూములు కబ్జాదారులు పై చర్యలు తీసుకోవాలి



**రామభద్రపురం మేజర్ న్యూస్**

మండల పరిధిలో కొట్టక్కి గ్రామంలో ప్రభుత్వ భూమి ము లు కబ్జా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు కోరారు ఈ మేరకు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గిరిధర్ కు వినత పత్రం అందజేశారు 537 సర్వేనెంబర్ లో సుమారు 50 ఎకరాలు డి పట్టా భూములు సాలూరు చందన కొంతమంది అక్రమ దారులు కబ్జా చేశారని ఆ అక్రమాలు తొలగించి ఆ భూములు నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి టో%శీ%పలనాగరాజు గత కొన్నాళ్లుగా బినమి పేర్లతో డిపట్ట భూములు పొందారు ఆ పట్టాలన రద్దుచేసి భూముల నిరుపేదలకు ఆ భూములు పంపిణీ చేయాలని కోరారు అలాగే గత ప్రభుత్వంలో జరిగిన రిసర్వే లో కొట్టకి గ్రామ సర్వేర్ ఎన్నో అవకతవకలకుపాల్పడ్డారని అతనిపై కూడా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియడలపెద్ద ఎత్తున ఆందోళన జరుపుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అడమండ శంకర్రావు సామి రెడ్డి అప్పలనాయుడు సోములు ఇష్టం త్రినాధపాల్గొన్నారు

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్:**

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సుదర్శనరావు కోరారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహశీల్దార్ సుదర్శన రావు ప్రారంభించారు. ఎండలు తీవ్రత దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యాలయానికి వచ్చిన వారి కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు రవిశంకర్, వివిఆర్ జగన్నాథరావు, సత్యనారాయణ, మండల సర్వేయర్ టి దివ్య మానస పాల్గొన్నారు.

## 11వ జన సేన ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి.
## -జనసేన రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్విని పిలుపు.



**మెరకముడిదాం మార్చి 12 మేజర్ న్యూస్.**

మార్చి 14న పిఠాపురంలో జరుగు జనసేన 11 వ రాష్ట్ర పార్టీ ఆవిర్భా దినోత్సవం ను జయప్రదం చేయాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ మరియు కాపు కార్పొరేషన్ చైర్మన్ మరియు హైకోర్టు న్యాయవాది విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జి పాలవలస. యశస్వని జనసేన నియోజక వర్గ ఇన్చార్జిలకు సమన్వయకర్తలకు, మండల భాద్యులకు, వీర మహిళలుకు, నాయకులుకు కార్యకర్తలు కు యువతకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ కూటమిలో ఉప ముఖ్యమంత్రి గా ఉన్న కొణిదల. పవన్ కళ్యాణ్ 2014 న జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. నాటి నుండి, జనసేన ఆవిర్భావం దినోత్సవం జరుపుకుంటూ రావడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా, యధా విధిగా ఈ నెల 14 వ తేదీన పిఠాపురం మండలం చిత్ర గ్రామంలో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో పెద్ద ఎత్తున జనసేన వీర మహిళలు నాయకులు కార్యకర్తలు ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కు హాజరై, కార్యక్రమంను జయప్రదం చేయాలని జనసేన పార్టీలో ప్రతీ ఒక్కరినీ మీడియా సమావేశంలో పాలవలస యశస్విని పేరు పేరునా కోరారు.

## కషాయాలు ఉండగా రసాయనాలు దండగ. నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు. ప్రకృతి వ్యవసాయం చేద్దాం నేల తల్లిని కాపాడుదాం



**బాడంగి, మార్చి 12, మేజర్ న్యూస్:**

బాడంగి గ్రామ సచివాలయంలో బుధవారం సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు ఎంఏఓ కే శిరీష ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై సత్యనారాయణ ఐ సి ఆర్ పి టి రామలక్ష్మి ప్రకృతి వ్యవసాయంపైఅవగాహన కల్పించారు ఈ గ్రామ సభలో కేఏపీ సర్వే మరియు పిఎండిఎస్ గురించి వివరిస్తూ వాటి యొక్క లాభాలు కూడా తెలియ పరిచారు .ప్రతి ఇంటికి కిచెన్ గార్డెన్ వేయమని సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల అనుసరించి యాజమాన్య పద్ధతులలో వ్యవసాయం సాగుచేయమనిరైతులకు తెలియపరిచారు పిఎండిఎస్ సాగు నేలతల్లి బాగు ఏకపంట వద్దు పలు పంటలు ముద్దు. కషాయాలు ఉండగా రసాయనాలు దండగ. నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు. ప్రకృతి వ్యవసాయం చేద్దాం నేల తల్లిని కాపాడుదాంఅనే విధానంతో రైతులతో రైతులందరికీ అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు

## ఊటపల్లిలో ఎంపీడీఓ భాస్కర రావు ఆకస్మిక పర్యటన.
## -వర్క్ ఫ్రం హెూంను పరిశీలించిన ఎంపీడీఓ: భాస్కరరావు.



**మెరకముడిదాం మార్చి 12 మేజర్ న్యూస్.**

మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్రె. భాస్కరరావు బుధవారం ఊటపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఊటపల్లి గ్రామంలో అమలవుతున్న వర్క్ ఫ్రం హెూం సర్వేను, పి4 సర్వేను సచివాలయ సిబ్బంది చేపడుతున్న విధానమును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ని సర్వేలో సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని కోరారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆయన సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శి జి పైదిరాజు, మండల సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## 40 కోట్లతో రక్షిత మంచినీటి పథకాలు నిర్మాణాలు నీటి ఎద్దలు నిర్మూలనకు కంట్రోల్ రూములు పేదరిక నిర్మూలనకె సర్వేలు జిల్లా పరిషత్ సీఈవో ఆర్ వెంకటరమణ



**రామభద్రపురం మేజర్ న్యూస్**

జిల్లాలోఈడాది కాన్ఫరెన్స్ ప్రొటెక్టివ్ వాటర్ స్కీం కింద 40 కోట్లతో 34 పథకాలు మంజూరైనట్లు జిల్లా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికారి ఆర్ వెంకటరమణ తెలిపారు నీటి ఎద్దడి ఎక్కువ ఉన్న మండలాల్లో ఈ పథకాలు మంజూరు చేయనున్నామని తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరితో మాట్లాడుతూ 16వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పథకాలు మంజూరు అయ్యాయని తెలిపారు అలాగేఈఏడాది తాగునీటి ఎదిడినివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు ఇందులో భాగంగా ప్రతిమండలంలో క్రాప్ ప్రోగ్రాంద్వారా బోర్లు మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు 15వ ఆర్థిక సంఘం నిధులతో అయ్యా మండలం నీటి ఎదిడికి సంపాదించి ఖర్చులు పెట్టుకోవచ్చని తెలిపారు ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్య ఉంటే కంట్రోల్ రూమ్ కు ఫోన్ కాల్ చేయాలని సూచించారు అలాగే ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో మండలంకు సంబంధించి ఒక మ్యాప్ ప్రదర్శించాలని ఈ మ్యాప్ లో హైస్కూల్లో రోడ్లు ఇతర సమాచారం పొందుపరచాలని సూచించారు పి ఫోర్ సర్వే పై అపోలో వద్దని పేదరిక నిర్మూలన కోసమే ప్రభుత్వం ఈ సర్వే చేస్తుందని దీనివలనఏటువంటి సంక్షేమ పథకాలు రద్దు అవ్వని ప్రజలందరూ ఈ సర్వే పై ఆందోళన చే%శీ%దనవసరం లేదని సూచించారు జిల్లాలో ఇప్పటివరకు ముప్పింది పాయింట్ 85శాతం పి, 4సర్వే పూర్తయిందని తెలిపారు జిల్లాలో డిజిటల్ అసిస్టెంట్ పోస్టులు కొరత ఉన్నదని త్వరలోనే భర్తిచేస్తామని తెలిపారు ఎస్ డబ్ల్యూ ఈ సి పై అధికారులు దృష్టి సారించి సంపద సృష్టించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని కోరారు ఈ కేంద్రాల్ల వద్ద ఒక బోరు నిర్మాణం చేపట్టి దీనిని బ

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు సహాయం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, మార్చి 12, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూతన గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు సహాయమును అందిస్తుందని దీనిని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలనిఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ ఏఈ వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు కట్టుకునే ఎస్సీ, ఎస్టీ, బిసి లబ్ధిదారులకుఅదనపు సాయం చేయడంపై ప్రభుత్వం జీవో జారీ చేసిందని. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టిలకు రూ.75వేలు, గిరిజనులకు రూ. 1 లక్ష సాయం అదనంగా అందనుందని. అర్బన్, గ్రామీణ్ బీఎల్సీ-1.0 కింద ఇప్పటికే మంజూరైన ఇళ్లకు సాయం లభించనుంది. దీనికి తోడు ఎస్ హెచ్ జి సభ్యులకు జీరో వడ్డీపై రూ.35వేల రుణం, ఉచిత ఇసుక, ఇసుక రవాణాపై రూ.15వేలు అందిస్తారు అని ఆయన అన్నారు దీనిపై ఆయన ఇంజనీరింగ్ సహాయకులకు హౌసింగ్ ఏ.ఈ లకు దిశా నిర్దేశం చేశారు మండలం లో ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్న హౌసెస్ పై సమీక్ష నిర్వహించారు మండలం లో ఇలాంటి ఇల్లు 89 ఉన్నాయని ఈ 89 ఇళ్ళకి ఇంజనీరింగ్ సహాయకులు ఫోటో క్యాప్చర్ చేసి స్టేజ్ అప్డేషన్ చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



**నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగర పంచాయతీకి చెందిన ప్రజలు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కె అప్పలరాజు సూచించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన వారు తమ కుల, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు రైస్ కార్డు, బ్యాంక్ అకౌంట్ కాపీలతో వార్డు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. వివరాలకు నగర పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## దేవుడు ఆజ్ఞనలు తెలుసుకొని జీవనం సాగించాలి పుణ్య పనులపై దృష్టి సారించాలి ప్రేమ గిరి మహెూత్సవంలో బిషప్ పొలిమేర జయరావ



**రామభద్రపురం మేజర్ న్యూస్**

దేవుని ఆజ్ఞలు తెలుసుకొని ప్రజలంతా మంచి పనులు పై దృష్టి దృష్టి సారించాలని విశాఖపట్నం ఏడ్మీ స్ట్రేటర్ బిఎఫ్ పొలిమేర జయరావు కోరారు మండల పరిధిలోనే ఎనుబరువు గ్రామంలో బుధవారం ప్రేమగిరి పాప ప్రాయశ్చిత్త పాదయాత్ర మహెూత్సవాలు విచారణ కర్తలు రెవరె%శీ%డ్ ఫాదర్ ఆర్ పి వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీఎఫ్ పొలిమేర జయరావు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో మనసును ఉంచి మంచి పనులు కోసం వెంపర్ల డాలని సూచించారు ముఖ్యంగా నిన్ను నువ్వు తెలుసుకొని లక్షణంగా బతకాలని ఎల్లప్పుడూ మనిషి ఒకేలా ఉండాలని ఉపవాసం పుణ్యక్రమాలు చేస్తున్నప్పుడు ఎలా ఉంటామో అన్నివేళలా అలా ఉండాలని ఉపదేశించారు జీవితాలకు ఆచారాలకు పొంతన ఉండాలని అప్పుడే దేవుని కృప మనపై ఉంటుందని తెలిపారు ముఖ్యంగా ప్రజలు న్యాయబద్ధంగా ఉండాలని త్యాగపూరిత ప్రేమ ఉండాలని మంచి ఆలోచనలతో జీవనం కొనసాగించాలని సూచించారు అనంతరం దివ్యసత్రపసదా ఆరాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫాదర్ జోసఫ్ పువ్వుల జీవన్ బాబు సాలూరు విశాఖపట్నం విజయనగరం చెందిన పాస్టర్స్ సిస్టర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బోయిన లోర్థమ్మా మాజీ సర్పంచ్ ఆడారు జయరాం ఎన్ గంగరాజు పంచాయతీ సెక్రెటరీ బొద్దూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు అలాగే విన్సెంట్ ది కోల్ సొసైటీ ద్వారా వీ మురళి ఇక్కడకు వచ్చి వారందరికీ ఉచితంగా మజ్జిగ వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు

## అమర్యాదగా ప్రవర్తిస్తే చర్యలు: ఎస్బిఐ ఏజీఎం



**చీపురుపల్లి మార్చి 12 మేజర్ న్యూస్:**

చీపురుపల్లి ఎస్బిఐ శాఖలో వినియోగదారులో ఖాతాదారుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఎస్ బి ఐ ఏజీఎం ఎం సురేష్ కుమార్ హెచ్చరించారు. కార్యాలయంలో ఖాతాదారులు పడుతున్న ఇబ్బందులను భవిష్యత్తులో తలెత్తకుండా చూస్తామని సురేష్ కుమార్ చెప్పారు. చీపురుపల్లి స్టేట్ బ్యాంక్ శాఖలో ఒకరు, ఇద్దరు ఉద్యోగులు మినహా మిగిలిన వారంతా బ్రాంచ్ మేనేజర్ తో కలుపుకొని వినియోగదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ పలువురు ఖాతాదారులు స్టేట్ బ్యాంక్ శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక శాఖ కార్యాలయంలో బుధవారం ఖాతాదారులతో పాటు ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. వినియోగదారులు ఒక్కొక్కరిగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏజీఎం దృష్టికి తీసుకువచ్చారు. వినియోగదారులంటే కనీస గౌరవం లేకుండా బ్యాంకు ఉద్యోగుల అవమాన పరుస్తున్నారంటూ, ఒక్క నిమిషం లేటయినా పని పూర్తి చేయడానికి ఇబ్బంది పెడుతున్నారు వివరించారు. ఈ సందర్భంగా ఏజీఎం ఖాతాదారులతో మాట్లాడుతూ బ్యాంకులో ఏజీఎం స్థాయిలో ఉన్నప్పటికీ చీపురుపల్లి శాఖకు సంబంధించి భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా బ్యాంక్ మేనేజర్ స్థాయి ఉద్యోగాన్ని కూడా తన బాధ్యతగా తీసుకుంటానని వినియోగదారులకు వివరించారు. ఏడాదికాలంగా చీపురుపల్లి శాఖలో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా చీపురుపల్లి శాఖ ఉద్యోగులను ఆయన మందలించారు. భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఖాతాదారులు నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఏజీఎం ఫోన్ నెంబర్ వినియోగదారులకు అందజేశారు. ఫిర్యాదు చేసే వినియోగదారులు కూడా చీపురుపల్లి శాఖలో ఏ ఉద్యోగి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారో పేరుతో సహా ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సూచించారు. బ్యాంకు వేళలను ఉద్యోగులు ఎందుకు కచ్చితంగా పాటించడం లేదని, నాలుగు గంటలకే బ్యాంకు ను ఎందుకు క్లోజ్ చేయవలసి వస్తుందని ఆయన ఉద్యోగులను ప్రశ్నించారు. వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించడంతోపాటు ఉద్యోగులంతా పనివేళల్లో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని ఏజీఎం హెచ్చరించారు. చీపురుపల్లి శాఖలో ప్రతి ఖాతాదారుడికి గౌరవప్రదమైన సేవలు అందజేయకపోతే ఉద్యోగులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏటీఎం వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి స్టేట్ బ్యాంక్ శాఖ ఉద్యోగులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## వంశధార తీర ప్రాంతంలో ఏనుగులు సంచారం
## -అప్రమత్తం చేసిన పోలీసులు





**కొత్తూరు మార్చి 12(మేజర్ న్యూస్ )**

కొత్తూరు మండలం వంశధార తీర ప్రాంత గ్రామాలైన కడుము , హంస గ్రామాల్లో నాలుగు ఏనుగుల గుంపు తోటలు పంట పొలాల్లో సంచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులను చేసాయి.వేడి ఎక్కువగా ఉండడంతో ఒడిశా అడవులు నుండి ఏనుగులు గుంపు నది ఒడ్డున గల కడుము, హంస గ్రామాల తోటల్లోనికి ప్రవేశించాయి. మొక్కజొన్న చెరకు తదితర పంటలు నాశనం చేసాయి. గ్రామస్తులు తమ గ్రామాల నుండి మల్లించాలని కోరుతూ శాసన సభ్యులు మామిడి గోవిందరావు కు గ్రామస్తులు సమాచారమిచ్చారు. ఆయన ఆదేశాల మేరకు పోలీస్, రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు గ్రామాలు వెల్లి పరిస్థిని సమీక్షించారు.ఎటువంటి నష్టం వాటిల్ల కుండా అప్రమత్తం చేశారు. వాటికి కవ్వింపు చర్యలు చేయొద్దని ప్రజలను హెచ్చరికలు చేశారు. కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు యస్ ఐ అహమ్మద్ అమీర్ అలీ, రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

**పార్వతీపురం రూరల్ మార్చి 12 (మేజర్ న్యూస్):**

స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు డివిన్బి రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందుకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైద్య శిబిరం ప్రారంభించినట్లు అన్నారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక లైన్స్ క్లబ్ సౌజన్యంతో వైద్య శిబిరం జరగనుంది కంటి రోగులు హాజరై ఉచితంగా పరీక్షలు చేయించుకుని నేత్రాలను కాపాడుకోవాలని కోరారు.

# పోలమాంబ హుండీ ఆదాయం 19.16 లక్షలు

## -ఏడవ వారం ఆదాయం మూడు లక్షల ఏడు వేలు



**మక్కువ , మార్చి 12 , మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్రుల కల్పవల్లి శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఉండి ఆదాయం లెక్కించారు. ఈ మేరకు చదురు గుడి వద్ద ఆరు శాశ్వత హుండీలు లెక్కించగా 14 లక్షల 62 వేల , 984 ఆదాయం వచ్చింది. అలాగే వనం గుడి వద్ద ఏర్పాటుచేసిన ఆరు శాశ్వత హుండీలు లెక్కించగా నాలుగు లక్షల 53 వేల 199 రూపాయలు హుండీల రూపేన ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. వెరసి రెండు గుడుల వద్ద 12 హుండీల ద్వారా 19 లక్షల, 16 వేల ,183 రూపాయలు ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీ నుండి మార్చి 11వ తేదీ వరకు లెక్కించగా ఆదాయం వచ్చినట్టు ఆయన వెల్లడించారు. అలాగే ఏడవ వారం ఆదాయం దేవాదాయ ధర్మాదాయ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఏడవ వారం ఆదాయం మూడు లక్షల , ఏడు వేల 650 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్మాణ అధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు. గత ఏడాది కంటే ,ఈ ఏడాది ఏడవ వారం ఆదాయం లక్ష ,11 వేల 256 రూపాయలు తగ్గిందని ఈవో వెల్లడించారు. ఈ మేరకు శీఘ్ర దర్శనం వంద రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది లక్ష, 42 వేల , 400 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 87 వేల రూపాయలు వచ్చింది. అలాగే ప్రత్యేక దర్శనం 20 రూపాయలు టికెట్ ద్వారా గత ఏడాది 63 వేల , 220 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది 56 వేల 720 రూపాయలు ఆదాయం వచ్చింది. కేశఖండన 40 రూపాయలు టికెట్ ద్వారా గత ఏడాది నాలుగు వేల 80 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది రెండు వేల రూపాయలు ఆదాయం వచ్చింది. మహా అన్నదాన కార్యక్రమానికి గత ఏడాది లక్ష, ఎనిమిది వేల 741 ఆదాయం రాగ , ఏడాది 64 వేల 25 రూపాయలు ఆదాయం వచ్చింది. లడ్డు ప్రసాదం 15 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 62 వేల 415 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 54 వేల 105 రూపాయలు ఆదాయం వచ్చింది. పులిహోర ప్రసాదం 10 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 38 వేల 50 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 43 వేల 800 రూపాయలు ఆదాయం వచ్చింది. వేరసి గత ఏడాది నాలుగు 18 వేల 906 రూపాయలు ఏడవ వారం ఆదాయం రాగా , ఏడాది మూడు లక్షల , ఏడు వేల 650 రూపాయలు ఆదాయం వచ్చింది. దీంతో గత ఏడాది కంటే ఏడవ వారం ఆదాయం ఒక లక్ష ,11 వేల 256 రూపాయలు ఆదాయం తగ్గింది.

# విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి

## -చదువులో వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి -

## మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు -

## బోధనా%శీ%శాలకు సంబంధించిన అంశాలపై చర్చ



**గరుగుబిల్లి, మార్చి12, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరు గైన విద్యాబోధన అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడుతెలిపారు. మండల పరిధిలోని నాగూరు గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశమును బుధవారం నిర్వహించారు. ఈ సమావేశమును మన్యం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ తిరుపతి నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలను అందజేశారు అనంతరం డి ఈ ఓ తిరుపతి నాయుడు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యా యులు ప్రత్యేక దృష్టి చారించాల్సి ఉందని పేర్కొన్నారు. సబ్జెక్ట్ లు వారీగా సిలబస్ ను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఐ రాజేశ్వరరావు,తదితరు లు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఉప విద్యాశాఖాధికారికి ఘన సన్మానం.

## -ఘనంగా సన్మానించిన పలువురు ఉపాధ్యాయులు.



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 12 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం మండలం, తిక్క బాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి భారతీపురం ఐటీడీఏ డిప్యూటీ డిఈఓ గా పదోన్నతి పొందిన ఎస్.జ్ఞాన ప్రకాష్ కు పలువురు ఉపాధ్యాయులు, మండల కోర్ కమిటీ చైర్మన్ పాలక దేవానంద్ తదితరులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కోర్ కమిటీ చైర్మన్ పాలక దేవానంద్, ఉపాధ్యాయ సంఘం నాయకులు దుర్గారావు లు మాట్లాడుతూ, మంచి వ్యక్తి,స్నేహశీలి అయిన జ్ఞాన ప్రకాష్ మాస్టారుకు ఉప విద్యాశాఖ అధికారిగా ఉద్యోగన్నతి రావడం గొప్పవిషయమని అన్నారు. తిక్క బాయి పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాలుగా విద్య అభివృద్ధిలో నేర్పించిన విధంగానే పార్వతీపురం ఐటిడిఎలో కూడా విద్యాభివృద్ధికి పనిచేసి అందరి మన్ననలు అందుకోవాలని అన్నారు. జ్ఞాన ప్రకాష్ మాస్టారు ఉపాధ్యాయులకు కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం ఉపాద్యాయులు, జ్ఞాన ప్రకాష్ కు ఘనంగా సన్మానించారు.అంతరం డిప్యూటీ డిఈఓ జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ, నేను నా సర్వీసును విద్యాభివృద్ధి కొరకు పనిచేస్తానని అన్నారు. నాకు గతంలో ఉపాధ్యాయులు అన్ని విధాలుగా సహకారం అందించే విద్యాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తిక్క బాజీ పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్, పి.ఆమిటీ పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్,సింహాచలం, సిఆర్ఎంటి కాంతారావు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వే పక్కాగా చేయాలి: ఎంపీడీవో



**పార్వతిపురం రూరల్ మార్చి 12 (మేజర్ న్యూస్):**

ప్రభుత్వం చేపట్టిన పిబి4 సర్వే పక్కాగా పూర్తిస్థాయిగా చేపట్టాలని ఎంపీడీవో జీవీ రమణమూర్తి అన్నారు.మండల స్థాయిలో జరుగుతున్న సర్వేలో భాగంగా బుధవారం అడ్డాపు సేల పంచాయతీ పిఆర్ఎన్ వలస గ్రామంలో సర్వేను పరిశీలించారు. ప్రజల యొక్క పూర్తి వివరాలు వారి ఆరోగ్య పరిస్థితిలో పీ సర్వేలో పొందుపరచాలని, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా సందర్శించాలని సూచించారు. అలాగే ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరణ ఉండకూడదని, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. వేసవిలో నీటి ఎదట లేకుండా జరుగుతున్న క్రాస్ ప్రోగ్రాంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# టీకాలతో ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షణ : జిల్లా ప్రోగ్రాం అధికారి



**కొమరాడ మార్చి 12 (మేజర్ న్యూస్):**

నిర్ణీత గడువులోగా పిల్లలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న టీకాలు వేయించాలని అప్పుడే ప్రాణాంతక వ్యాధులనుంచి రక్షణ పొందగలమని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. మండలంలోని చంద్రంపేట గ్రామంలో బుధవారం జరిగిన టీకా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకా కార్డులు,ఆర్సిహెచ్ రికార్డులు పరిశీలించి ఎంత మంది పిల్లలు, గర్భిణీలకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు,షెడ్యూల్ ప్రకారం వారి గడువు తేదీలు,ఏ ఏ వ్యాక్సిన్ వేయడం జరిగింది క్షుణ్ణంగా పరిశీలించారు.యువిన్ పోర్టల్ గమనించారు.పూర్తి చేసిన ప్రతీ టీకా వివరాలు అదే రోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. గర్భిణిలతో మాట్లాడి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు.గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం సరిగా తీసుకోవాలని తద్వారా వారితో పాటుగా పిల్లల ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందన్నారు.వైద్య సిబ్బంది టీకాలు వేసే ముందు వాటి ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల ఎదుగుదల క్రమంలో చాలా వ్యాదుల నుండి రక్షణ పొందడానికి టీకాలు సకాలంలో వేయడం ఆవస్యకమని పోలియో,క్షయ,హెపటైటిస్,న్యుమోనియా,కోరింతదగ్గు,కంఠసర్పి,దనుర్వాతం,తట్టు,రుబెల్లా,అతిసారం,దృష్టి సమస్యలు మొదలగు ప్రాణాంతక వ్యాదులకు గురికాకుండా కాపాడుకోవచ్చన్నారు.అనంతరం పిల్లల బరువు,ఎత్తు కొలతల వివరాలపై అంగన్వాడీ సిబ్బంది ఆరా తీసారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో పిల్లలు,గర్భిణీల ఆరోగ్యంపై అధిక ఉష్ణోగ్రతల ప్రభావం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

## -ప్రొబేషనరీ ఎస్సైలుకు నిర్వర్తించాల్సిన విధులపట్ల దిశా నిర్దేశం,-అక్రమరవాణా (గంజాయి,మద్యం) నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి,



**పాచిపెంట / సాలూరు, మార్చి 12, మేజర్ న్యూస్:**

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ బుధవారం సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ముందుగా ప్రాక్టికల్ శిక్షణ నిమిత్తం సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్ కేటాయించిన ప్రొబేషనరీ ఎస్సైలతో సమవేషమయ్యి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరుచూ గ్రామాలను సందర్శించాలని, ముఖ్యంగా ఏజెన్సీ(ఎక్ట్రిమిస్ట్ ప్రభావిత) ప్రాంతాలను సందర్శించాలని, అక్కడ ప్రజలతో సమావేశం అయ్యి వారితో మమేకమై వారికీ సైబర్, నక్షలిజమ్/మత్తుపదార్ధాల/నాటుసారా వల్ల కలిగే దుష్ప్రభావాలు గరించి అవగాహన కల్పించాలన్నారు. ఆర్ ఓ పి /కూంబింగ్ ఆపరేషన్ లు గురించి తెలుసుకొని, నిర్వహించాలని, చుట్టూ పక్కల ఏజెన్సీ(ఎక్ట్రిమిస్ట్ ప్రభావిత) ప్రాంతాలలో సంచరించే దళాల గురించి, వారికీ సహాయం చేసేవారి గురించి వివరాలు, మునుపటిగా జరిగిన సంఘటనలు గూర్చి తెలుసుకోవాలన్నారు. స్టేషన్ కి న్యాయం దక్కుతుందని ఆశతో పిర్యదుదారులు వస్తారని,వారితో సామరస్యంగా మెలిగి వారి సమష్యలును పరిష్కరించాలని, నాఖబంది విధులు ఇతర స్టేషన్ విధుల గురించి క్షుణ్ణంగా ఈ ప్రాక్టికల్ శిక్షణ కాలమందు నేర్చుకోవాలని తెలియజేసారు. అదేవిధంగా స్టేషన్ కి ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదుదారులను కలిసి వారి సమస్యను అడిగి తెలుసుకొని, వారి సమష్యకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.అనంతరం పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిది హైవే దగ్గరలో గల చిన్న చిన్న రహదారులు మాతుమూరు, అలూరు గ్రామాల రహదారుల గుండా ఒరిస్సా నుండి, ఇతర ప్రాంతాల నుండి ప్రయాణించే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని,అక్రమరవాణా (గంజాయి,మద్యం) నియంత్రించేందుకు గట్టి చర్యలు చేపట్టాలని అధికారులని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్శనలో ఎస్పీ తో పాటు సాలూరు పట్టణ సి ఐ అప్పలనాయుడు, సాలూరు రూరల్ సర్కిల్ సి ఐ రామకృష్ణ, సాలూరు రూరల్ ఎస్సై నరసింహమూర్తి, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్, ప్రొబేషనరీ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన స్వాభిమాన వేడుకలు

**విశాఖపట్నం మార్చి 12 (మేజర్ న్యూస్).**

-2025లో భాగంగా తేది.12-03-2025న టి సి ఆర్ టి ఎం విశాఖపట్నంలో నిర్వహించిన పెయింటింగ్ %డ% ఆర్ట్ కంపిటేషన్ లో ఐటిడిఎ, సీతంపేట నుండి పాల్గొన్న వారు ప్రధమ, తృతీయ బహుమతులు సాధించారు. 6, 7 తరగతుల విభాగంలో నిర్వహించిన పోటీలలో ప్రధమ బహుమతి ఎస్.లావణ్య 6%ష్ట్ర%, ఆశ్రమపాఠశాల ముత్యాలు, విద్యార్థికి రూ.10,000/-లు,తృతీయ బహుమతి ఎస్.నిర్మల 7%ష్ట్ర%, ఏ పి టి డబ్ల్యూ ఆర్ సి(బాలికల), సీతంపేట విద్యార్థికి 5000/- లు నగదు బహుమతి దక్కించుకోవడం జరిగింది.
వీరిని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సీఎంవో చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలంతా మహారాణులే

## -మహిళల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

**పార్వతీపురం రూరల్ మార్చి 12 ( మేజర్ న్యూస్):**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటి మహిళ మహారాణిగా మారడం ఖాయమని అందుకోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని నసనసభ సాక్షిగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర రాష్ట్ర మహిళలకు ధైర్యాన్ని ఇచ్చారు. శాసనసభ సమావేశాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి, వారికి మరింత భద్రత కల్పించి, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని బుధవారం స్పీకర్ను కోరారు. ఇంటి ఇల్లాలి చదువు ఆ కుటుంబాన్ని ఎలాగైనా వెలుగు ఇస్తుందో ,అదే విధంగా రాష్ట్ర దేశ అభివృద్ధి కూడా దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి మహిళ ఒక రోల్ మోడల్ కావాలని అందుకోసం ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి డ్వాక్రా మహిళా సంఘాలు పెట్టి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు ముందుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్రంలో ఏ స్త్రీకి ఆపద వచ్చిన ఇంటి పెద్ద సోదరుడిగా కొన్నంతండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు.వివిధ రకాల పథకాలు పెట్టి వారికి ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయం అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చేరుతున్న పిల్లలకు సంరక్షణకు ఉన్నవాళ్లు తల్లులే... ఇలా చరిత్ర చెప్పుకుంటూ పోతే తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్క మహిళ పోరాట కష్టం ఎంతో ఉందన్నారు. చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని మన రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడం కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందన్నారు. మహిళలకు మరింత ప్రాధాన్యత ఇచ్చి వారికి రాయితీలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. మహిళల పట్ల ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించడం తో నియోజకవర్గ మహిళలతో పాటు రాష్ట్ర మహిళలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వ్యవసాయం అనే పదములో సాయం ఇమిడి ఉంది

## -జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంద కులు(డి.పి.యం)

## పి.షణ్ముఖరాజు-రైతులు శాస్త్ర వేత్తలుగా ఆలోచించాలి-

## పాల్గొన్న ఎన్ ఎఫ్ ఏ లు గొల్లు అన్నపూర్ణ,తిరుపతిరావు...



**గరుగుబిల్లి,మార్చి12, మేజర్ న్యూస్:**

వ్యవసాయం అనే పదము లో సాయం ఇమిడి ఉందని ఈ మేరకు ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు సంయుక్తంగా రైతులకు సహాయం చేయవలసిన అవసరం ఉందని పార్వతిపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రబంధకులు డిపిఎం పి షణ్ముఖరాజు అన్నారు. మండలంలోని దళాయివలస గ్రామం లో మెంటర్స్, ఫార్మర్ సైంటిస్ట్ లు శిక్షణ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు షణ్ముఖరాజు మాట్లాడుతూ మారు తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆదునిక వ్యవసాయ పద్ధతులు జోడించి , మేలు రకాల విత్తనాలు విత్తనాలు వేయాలన్నారు.అదిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించడం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణం గా పంటలు పండించడం,నిరంతర శ్రమతో నిరంతర పంటలు పండిం చడం,నిరంతర ఆదాయం పొందే విధంగా రైతులను శాస్త్రవేత్తలుగా ఆలోచించి పంటలు పండించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నా రు. అదేవిధంగా కార్యకర్తలు అందు బాటులో ఉండి ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా ప్రయత్నం చేయా లని, ప్రభుత్వాలు కూడా ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, అందరూ కూడా రైతులు యొక్క ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరగడానికి అవకాశం వున్న అన్ని కార్యక్రమాలు నిర్వ హించేలా చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రకృతికి, సకల జీవ రాసులుకు హాని కలిగించే ఏవిధ మైన కార్యక్రమాలు నిర్వహించ రాదని, రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడుకుంటూ పోతే,మరో అరవై ఏళ్ల తరువాత ఈ భూమిపై పచ్చని గడ్డి కూడా పుట్ట దని, భూమి చౌడు బారిపోతుంద న్నారు.సకల జీవరాసులు కూడా జీవించడం కష్టతరంగా వుంటుందని, ఇప్పటి నుంచి ప్రకృతి వ్యవసాయం చేయడమే ఏకైక మార్గమన్నారు. ప్రపంచ దేశాలు కూడా మన రాష్ట్రం లో రైతులు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు - దిగుబడు లు పరిశీలించడం జరుగుతుందని, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఆదర్శవంతంగా వుండాలని సూచిం చారు. సిలబస్ డెవలప్మెంట్ సీని యర్ కన్సల్టెంట్ డా పారినాయుడు మాట్లాడుతూ పాఠశాలలో మరియు రైతులు య్యొక్క క్షేత్రాలలో విత్తన గుళికలు , విత్తనాలను బీజామృత ముతో విత్తన శుద్ధి చేసి, ఒంద్రు మట్టి, ఘన జీవామృతం, బూడిద తో , సరిపడినంత ఆవు మూత్రం మిశ్రమం చేసి ఒక బస్తాలో ఐదు పొరలు వచ్చేవరకు జల్లించాల న్నారు.ఇలా తయారైన విత్తన గుళికలు వేసవిలో పొలంలో వేసినచో తొలకరి జల్లులు పడిన వెంటనే వంద శాతం మొలకలు వస్తాయని, పంటలు ఏపుగా పెరిగి, పురుగులు - తెగుళ్లు తట్టుకునే శక్తి కలిగి ఉంటాయని, బహుళ ప్రయో జనం కలుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో డి.పి.పి. ఎం.మానస,జట్టు ట్రస్ట్ కొ డైరెక్టర్ యం నూకంనాయు డు,ఎన్. ఎఫ్.ఏ,లు, గొల్లు అన్న పూర్ణ, తిరుపతిరావు,శారద,శ్రీను, ముసలయ్య, దేవిప్రసాద్ మాస్టర్ ట్రైనర్ లు, నిర్మల ,స్వామినాయు డు, శ్రీరామ్, నరసింహ,రామారావు, సన్నిదొర, భుజ్జారావు, భూషణ్, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకడమిక్ ఆడిట్.



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 12 (మేజర్ న్యూస్).**

సి సీ ఈ వారి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అకాడమిక్ ఆడిట్ నిర్వహించారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జువాలజీ అధ్యాపకులు, మరియు ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ భాస్కర్ రావు లు సీ సీ ఈ అకాడమిక్ ఆడిటర్లు గా ఆంధ్ర యూనివర్సిటీ నియమించింది. ఈ మేరకు బుధవారం వారిద్దరూ స్థానిక కళాశాలకు చేరుకుని గత రెండేళ్లు క్రితం కళాశాల రికార్డులను ఆడిట్ నిర్వహించారు. అనంతరం వారు కళాశాలలో మరికొన్ని రికార్డులను ఎలా నిర్వహించాలో కళాశాల సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.టి. శ్రీ వరం టీచింగ్ స్టాఫ్ తో సమావేశాన్ని ఏర్పాటు చేసి అకాడమిక్ ఆడిటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ వి. కల్పన, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రామయ్య, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి చర్యలు



పార్వతీపురం,మార్చి 12, మేజర్ న్యూస్ :

జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధి చెందడానికి పలు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య తెలిపారు. మత్స్య సంపద వృద్ధి చేయాలన్న సంకల్పంతో చేపల పెంపకంలో ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీస్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, వందనవికాసకేంద్రాలతో భాగస్వామ్యం చేసి మత్స్య ఉత్పత్తి వృద్ధి చేయడానికి క్యాప్టింగ్ ఫిష్ సీడ్ రేరింగ్ యూనిట్స్" (చెరువులలో చెరువు) నిర్మించుకునే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్ఆర్ఈజిఎస్, నీటిపారుదల శాఖ, డిఆర్డిఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపి ట్యాంక్లు 30ఐ15ఐ1.5 మీటర్లు లేదా 40%ఇ20 ఇ% 1.5/2 మీటర్ల కొలతలతో ట్యాంక్లను నిర్మించుకోవాలని సూచించారు. చేపల పెంపకంలో మత్స్యకారులను భాగస్వామ్యం చేసి తద్వారా మేలైన, నాణ్యమైన చేపపిల్లలు అధిక ఉత్పత్తి సాధించుటకు అవకాశం ఉంటుందన్నారు. మత్స్యకారుల్లో శాస్త్రీయ, సాంకేతిక అవగాహన పెరిగి వారి జీవన స్థితిగతులు పెంపొందించి జీవనొపాధి మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఒక హెక్టర్ లో క్యాప్టిల్ సీడ్ నర్సరీ చెరువులో 1 కోటి స్పాన్ వేస్తే 30 రోజుల్లో 25 నుండి 30 లక్షలు ఫ్రై, 20 రోజుల్లో 10. నుండి 12 లక్షల ఫింగర్లింగ్స్ చేపపిల్లలు ఉత్తత్తి అవుతాయని వివరించారు. జాతీయ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫాం (ఎన్ఎఫ్డిపి), శ్రమ్ పోర్టల్స్ లో ఫిషర్స్, ఫిష్ వెండర్స్, ఎంటర్ ప్రెన్యూర్స్, టేడర్స్, ఫిష్ వర్కర్స్, మత్స్యకారుల కోపరేటివ్ సొసైటీ సభ్యులు తప్పనిసరిగా వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేయనుకోవడం వల్ల వారికి జీవిత భీమా, బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మత్స్యకారుల కోపరేటీవ్, ఆర్గనైజేషన్స్,ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ కన్వర్షన్స్ చేయించుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా 2021-22, 2022-23లలో మిగులు నిధులతో నలబై శాతం సబ్సిడీతో 10 లక్షల విలువైన మూడు కియోస్కోలు, 20 లక్షల విలువైన లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లు, 50 లక్షల యూనిట్ల ఫిష్ రెస్టారెంట్స్, కోటి యూనిట్ల ఆక్వా హబ్, 20లక్షల నాలుగు చక్రాల లైవ్ ఫిష్ రవాణా, ఇన్సులేటెడ్ వాహనాలను నిరుద్యోగులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు డి. గోపీకృష్ణ,శ్రీదేవి, జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, ఎన్ జి ఓ సభ్యులు, నీటిపారుదల శాఖ జేఈ, ఏఈఈఎస్, ఎన్ ఆర్ఈజిఐఎస్, ఏపిఓఎస్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఎస్ హెచ్ జి టి, మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, డైరెక్టర్స్, ప్రెసిడెంట్లు,గ్రామ మత్స్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా మన్యం సహజ %ఖ్రీూఉ% పనిచేస్తున్న సీతంపేట మండలం లోని నౌగుడాగ్రామం లో మహిళా దినోత్సవం




పాలకొండ, మేజర్ న్యూస్

ఘనంగా నిర్వహించారు.%ూాఞూ% సంస్థ నాబార్డ్ సహకారము తో ఎర్పాడిన %మీఖఅఖఎ ఖష్టుయిఖ% రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వార ఆదివాసీ ప్రాంతాలలో ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకం, విలువ ఆధార శిక్షణ ఇచ్చి ఉత్పత్తులకు ఎక్కువ దార వచ్చే లాగ చేసి ఆదివాసీ రైతులను అర్ధికం గా మరింత బలోపేతం చేసేలాగా క్రుషి చేస్తున్నారు.మహిళలు అందరు అన్ని రంగాలలో రాణించాలని శ్రీ దినేష్ కుమార్ రెడ్డి నాబార్డ్ డిడిఎం తెలియచేశారు, %వీూణఉ% గీతాంజలి గారు మాట్లాడుతున్నారు మహిళలు అన్నీ రంగాలలో ముందర ఉండండి సమాజానికి ఒక ఉదాహరణ గా నిలవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో %ష్ట్రమఖ్స శీట ూఞూ% ఎన్ లక్ష్మీనారాయణ, %ూతీ. ంఏఱవత్ఆర్ ఽఞూ ణతీ%. టి రాజశేఖర్, సీనియర్ సైంటిస్ట్ %ణతీ%.అనూష, వెలుగు %ఞూవీ% పార్వతి, %ఖుంయిఖఅ% పాథ్రో, %ఖీూఉ% సమన్వయకర్త ఎన్ అనూప్, సీఈఓ బి. శంకరరావు, %దీఉణ% వరహాలమ్మ, మహిళా రైతులు పాల్గోనటం జరిగింది. ఆదర్శం గా నిలిచిన మహిళల్కు నారీ శక్తి పురస్కారం తో సన్మానించి, కార్యక్రమానికి వచ్చిన మహిళకు ఆటలు ఆడించి బహుమతులు అందజేయటం జరిగింది.

# కంటి చూపును పై ప్రభావం : డి ఎం హెచ్ ఓ

## -గ్లకోమా పై అవగాహన సదస్సు



పార్వతిపురం రూరల్ మార్చి 12 (మేజర్ న్యూస్):

గ్లకోమా పై ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలని, ఇది శరీరంలో ప్రవేశించి కంటిచూపుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని డిఎంహెచ్ఓ ఎస్ భాస్కరరావు అన్నారు.కాబట్టి కంటి చూపుకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని గ్లూకోమా పై జరుగుతున్న అవగాహన సదస్సులో బుధవారం అయిన పాల్గొన్నారు. రక్తపోటు అధికంగా ఉండే వారిలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని అశ్రద్ధ చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధిని గుర్తించి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి గ్లోకోమా నిర్ధారణ, సేవలు, చికిత్స ,గుర్తింపు తదితర వాటిపై వివరించారు.. ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి. ముఖ్యముగా రక్త పోటు వున్నవారు గ్లకోమ పరీక్షలు చే యించుకోవడానికి ముందుకు రావాలనే , ప్రతి ఏడాది మార్చి 2 వ వారం వారోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైద్యులు డా శ్యామల, డా విజయమోహన్ జిల్లా ఎన్ జి ఓ అధ్యక్షులు కిషోర్, నేత్ర వైద్య అధికారి శ్రీనివాసరావు హెడ్ నర్స్ భారతి మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యములో ప్రారంభం అయిన చైతన్య యాత్ర




లక్కవరపుకోట మార్చి 12, మేజర్ న్యూస్ :

మండలకేంద్రం లోని ఎల్ కోట బీసీ కాలనీలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు లో భాగంగా ఎల్ కోట 'మండల నాయకులూ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పైన ఇంటింటి కార్యక్రమం పెట్టడం జరిగిందని సమస్యల పైన సిపిఎం పార్టీ ప్రజలను అడుగగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వాలు ఎన్ని ప్రభుత్వాలు మారినా అదుపు చేయడములో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు ఉపాధి కూలీలు మాకు ఉపాధి పనులు సరిగ్గా కల్పించడం అనేది చెప్పడము జరిగింది ఈ సమస్యల పైన భవిష్యత్తులో సిపిఎం పార్టీ పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులకు మెమోరాండాలి ఇచ్చి సమస్య పరిష్కరించే దిశగా ఆలోచింపజేయాలని సిపిఎం పార్టీ ప్రయత్నం చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు తరిణి వెంకటరమణ సిపిఎం పార్టీ కొత్తవలస మండల నాయకులు పివి రమణ మరియు సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు జామి సత్యవతి జామి నాగమ్మ సింహాచలం ఏ అప్పలరాజు రెడ్డి కనక తదితరులు అందరు పాల్గొన్నారు

# రైతులు తక్షణమే విద్యుత్ బిల్లులు చెల్లించాలి

### -విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీను వాసునాయుడు-విద్యుత్ బిల్లులు బకాయిలు వసూళ్ళపై గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహణ



గరుగుబిల్లి, మార్చి12,మేజర్ న్యూస్:

వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు సంబంధించిన బిల్లులను తక్షణమే రైతులు చెల్లించాల్సి ఉంద ని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు అన్నారు. మండల పరిధిలోని తోట పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నందివానివలస గ్రామంలో బుధ వారం విద్యుత్తు బిల్లులు వసూళ్లకు సంబంధించి సదస్సును నిర్వహిం చారు. ఈసందర్భంగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనువాస నాయుడు మాట్లాడుతూ మండలం లోని ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యవసాయ విద్యుత్ మోటార్లకు సంబంధించి అధిక మొత్తంలో రైతులు బిల్లుబకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈమేరకు ఆయా గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యుత్తు బకాయి బిల్లు లను చెల్లించాలని రైతులను కోరడం జరుగుతుందన్నారు. విద్యుత్ బిల్లు బకాయిలను రైతులు త్వరితగతిన చెల్లించాలని ఏ ఈ శ్రీనువాసనాయు డు కోరారు. ఈసమావేశంలో విద్యు త్ శాఖ బిల్ కలెక్టర్ మంత్రబుడ్డి సింహాచలంనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### -వైయస్సార్ విగ్రహం వద్ద జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరించారు- కార్యక్రమంలో స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పాలకొండ మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి,-మన్యం జిల్లా వివిధ మండలాలకు చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



పార్వతీపురం, మార్చి 12, మేజర్ న్యూస్ :

ప్రజల నుంచి ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ ఒక్కడిగానే ప్రారంభమై నేడు కోట్లాదిమంది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక పార్టీ వైసీపీ పార్టీ అని జిల్లా అధ్యక్షులు అన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ అని, తమ అధినాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాలు లేచి గత ఐదేళ్లు ప్రచారం చేయకు పాలను సాగించిన గొప్ప నేతని, మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమేనని కావున వైసీపీ శ్రేణులు అందరు కూడా ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఈ సందర్భంగా తెలియజేశారు.దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై నాడు తండ్రి పేద ప్రజల కోసం రెండు అడుగులు ముందుకే వేస్తే ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగడుగులు ముందుకు వేసి ప్రజల పక్షాన నిలిచే పోరాడి ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించడం జరుగుతుందని, అయితే అబద్ధపు హామీలు మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజలకు మంచి పరిపాలనను అందించకుండా రెడ్ బుక్ పాలన పేరు చెబుతూ డైవర్స్ పాలిటిక్స్ చేస్తూ వైసీపీ శ్రేణులను భయపెట్టేందుకు ప్రాధాన్యతిస్తుందని, ఎంత మాత్రం వైసిపి శ్రేణులు ఎవరు భయపడే ప్రసక్తి లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటనే ముందుకు నడిచి మళ్ళీ తమ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేంతవరకు విశ్రమించకుండా శ్రమిస్తూ ముందుకు సాగడం జరుగుతుందని పాలకొండ ఎమ్మెల్యే విశ్వశరాయి కళావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా పరిధిలో గల పార్వతీపురం కొరపాం పాలకొండ మరియు సాలూరు నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొనడం జరిగినది.

### విద్యార్థినీ విద్యార్థులకు అండగా, నిరుద్యోగ యువతకు తోడుగా....

### -జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "యువత పోరు" కార్యక్రమం అత్యంత విజయవంతం



పార్వతీపురం, మార్చి 12, మేజర్ న్యూస్ :

పార్వతీపురం జిల్లా కేంద్రం ఆర్టీసీ కూడలి వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీగా కలెక్టరేట్కు చేరుకొని వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జిల్లా అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. కూటమి ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను చదువుకి దూరం చేయాలనుకోవడం ఎంత మాత్రం సమంజసం కాదు - మాజీ వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు గత ఐదు త్రైమాసికాలుగా బాకీ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన విద్యాదీవన నిధులు తక్షణం చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలి - జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని లేని ఎడల నెలకు 3000 రూపాయలు చెప్పున వారికి నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేడు నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణం వారిని ఆదుకోవాలి - వైసిపి మాజీ ఎమ్మెల్యేలునాడు వైసిపి ప్రభుత్వం లో 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే నేడు కూటమి ప్రభుత్వంలో వాటిని ప్రైవేటుకరించి విద్యార్థులకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధం కావడం చాలా దౌర్భాగ్యం - మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో విద్యార్థులు మరియు నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు గాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేలాది మంది యువతీ యువకుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత, వైసీపీ శ్రేణులు అందరితో కలిసి "యువత పోరు" కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించి జిల్లా కేంద్రంలో గల వైయస్సార్ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా నడుచుకొని కలెక్టరేట్ కి వెళ్లి జిల్లా అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రులు సాలూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ పీడిక రాజన్నదొర, కురుపాం మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, జిల్లా ప్రజా ప్రతినిదులు అందరూ ర్యాలీగా వేల సంఖ్యలో పాల్గొన్న విద్యార్థి యువతీ యువకుల తల్లిదండ్రులు, నిరుద్యోగులు మరియు వైసీపీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలిసి ర్యాలీగా నడుచుకుని కూటమి ప్రభుత్వం తక్షణం విద్యార్థిని విద్యార్థులకు ఫీజులు తక్షణం విడుదల చేయాలని అలానే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని లేనియెడల 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని నినాదాలు చేస్తూ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని అందుబాటులో ఉన్న జిల్లా ఆర్డిఓ అదికారికి వినతిపత్రం అందించడం జరిగినది. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం వెలుపల కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను మోసం చేయకుండా వారిని ఆదుకోవాలని లేనియెడల ఈ పోరాటం మరింత ఉధృతం చేసి ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు వారి తరుపున పోరాటం ఆగదని ఈ సందర్భంగా ముక్తకంఠంగా వారందరూ మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా పరిధిలో గల నాలుగు నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత, వైసీపీ ప్రజా ప్రతినిధులు జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, జిల్లా పార్టీ కార్యవర్గం సభ్యులు, నియోజకవర్గాల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# గిరిజన గ్రామాలకి వెళ్లి అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలి ఐటిడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ



పార్వతీపురం, మార్చి 12, మేజర్ న్యూస్ :

పార్వతీపురం ఐటీడిఎ పరిధిలోని ప్రతి గిరిజన గ్రామాలకు వెళ్లి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ జీసీసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కార్యాలయంలో జిసిసి ద్వారా అందుతున్న కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తుల కొనుగోళ్లను ప్రతి గిరిజన గ్రామానికి వెళ్లి చేయాలని అన్నారు. అదేవిధంగా అటవీ ఉత్పత్తులను ఎప్పటికప్పుడు కోల్డ్ స్టోరేజ్ మరియు గొడౌన్సు కు తరలించాలని చెప్పారు. ఇందులో ఎటువంటి అవకతవకలు పాల్పడితే, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చాలామంది దళారీలు తూకం మరియు ధరలతో గిరిజనులను మోసం చేస్తూ గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. కొనుగోలపై బిల్లులని గిరిజనులకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గిరిజనులు పండించిన అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని పీఓ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గుమ్మలక్ష్మీపురం, సాలూరు మరియు పార్వతిపురం బ్రాంచ్ పరిధిలో గల జిసిసి రిక్రూట్మెంట్ స్టాఫ్ తో సమావేశాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈ నెలాఖరుకు జిసిసి వారికి ఇచ్చిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని, అందుకోసం సిబ్బంది తప్పనిసరిగా గ్రామాలకు వెళ్లి వారి వారి వద్ద ఉన్న అటవీ ఉత్పత్తుల్లో కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇతర నిత్యవసర వస్తువులు అమ్మకాలు, తయారు చేయబడిన రిటైల్ మార్కెటింగ్ వస్తువులన్నీ కూడా లక్ష్యం మేరకు విక్రయాలు జరపాలని కోరారు. జిసిసి నిర్వహిస్తున్న మండల %మీూ జూశీఱత్% నుంచి నిత్యవసర వస్తువులు సక్రమంగా గిరిజనలకు చేరాలని ఆదేశించారు. పెట్రోల్ బంకు మరియు గ్యాస్ కూడా అమ్మకాలు పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిజైనర్ మహేంద్ర కుమార్, గుమ్మలక్ష్మీపురం బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, సాలూరు బ్రాంచ్ మేనేజర్ రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### -అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ ను కోరిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మహిళలందరు మహారానులే



పార్వతీపురం, మార్చి 12, మేజర్ న్యూస్ :

మహిళలంతా మహారాణులే అని, కూటమి ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పీకర్ ను కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి డ్వాక్రా మహిళా సంఘాలు పెట్టి మహిళలకు భరోసా కల్పించారన్నారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు ముందుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఓ ఇంట్లో ఓ మగ బిడ్డకు చిన్నప్పుడు అమ్మ కావాలి, మరి కొంచెం పెద్దయ్యాక అక్క తోడు కావాలి, ఓ వయసుకు వచ్చేసరికి భార్య తోడు కావాలి, పిల్లలు పుట్టి పెద్దయి వాళ్ళు సెటిల్ అయ్యాక ముసలితనం వచ్చేసరికి కూతురు తోడు కావాలి... ఒక ఇంట్లో మగవాళ్లకు తోడు నీడగా వున్నవాళ్లంతా మహిళలే కాబట్టి అటువంటి మహిళలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకొచ్చి వివిధ రకాల పథకాలు పెట్టి వారికి ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయం అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చేరుతున్న పిల్లలకు సంరక్షణకు ఉన్నవాళ్లు తల్లులే... ఇలా చరిత్ర చెప్పుకుంటూ పోతే తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్క మహిళ పోరాట కష్టం ఎంతో ఉందన్నారు. చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని మన రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడం కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందన్నారు. మహిళలకు మరింత ప్రాధాన్యత ఇచ్చి వారికి రాయితీలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు.

# బలగ దరి సత్య సాయి నగర్ లో సమస్యలను పరిష్కరించరు!



శ్రీకాకుళం బలగ: మార్చి 12, 2025

శ్రీకాకుళం పట్టణంలో బలగదరి సత్య నగర్ లేఔట్ ఏర్పడి సుమారు 35 సంవత్సరములు కావస్తున్న,నేటి వరకు ఏ విధమైన డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పనకు నోచుకోనలేదు. ఇక్కడ కాలనీవాసులందరూ చాలా ఇబ్బందులను ఎదుర్కొంటు, సమస్యలతోనే సహావాసంచేస్తున్నారు. వాడుకు నీరు ఇంటి నుండి బయటకు వచ్చి ఇంటి ముందే రోడ్లపై నిలువ ఉండి దోమలకు పందులకు ఆవాసంగా మారినది. డెంగ్యూ, మలేరియా వంటి జబ్బులను ఎదుర్కొనవలసి వస్తుంది. దుర్ఘండంలో మక్కి నివాసాలలో ఉండలేక సొంతింటివారు వేరే విధుల్లో అద్దెకు వెళ్ళిపోయే పరిస్తితి. అనేక గృహాలు ఖాళీగా ఉన్నప్పటికీ కాలువలు లేనందున అద్దెకు కూడా గృహాలలో ఎవరూ రాకపోవటం తో ఖాళీగానే ఉంటున్నాయి. అనేక పర్యాయములు గ్రీవెన్స్ సెల్లో సత్య నగర్ లోని నివాస సభ్యులందరూ తమ ఆవేదనను ఇబ్బందులను పలు దరఖాస్తుల ద్వారా కలెక్టర్ వారికి, కార్పొరేషన్ కమిషనర్ వారికి, అధికారులకు, రాజకీయ నాయకులకు తెలియజేసినప్పటికీ వెంటనే స్పందించి ఎస్టిమేషన్ల వరకు మాత్రమే వచ్చి, కాలనీకి అన్ని సదుపాయాలు కల్పిస్తామని మాట ఇచ్చి, అక్కడితో శాంతింప చేస్తున్నారు. కానీ ఆచరణలో మాత్రం కాలువలు ఏర్పాటుకు ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రధాన రహదారి అయిన సిద్ధిపేట రోడ్డులో నిత్యం అనేక వాహనములు, స్కూలు బస్సులు, పిల్లలు పాదచారులు, ఈ రహదారి గుండా ప్రయాణం చేస్తూ మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నారు. సమీప గ్రామాలైన చపురం,రామనరసుపేట,చంద్రయ్యపేట,గూడెం, నారాయణ పాలిటెక్నిక్ ,నర్సింగ్ , డెంటల్ కలేజీ విద్యార్థులు, పోలీసు ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది, తన్నం, పత్రునివలస గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి. కావున వెంటనే అధికారులు దృష్టి పెట్టి కాలనీ ని సందర్శించి ఈ కాలనీలో మురుగునీరు కాలువలను వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కాలనీ కమిటీ సభ్యులు మరియు గత వార్డు మెంబర్ యిమంది విశ్వేశ్వర రావు అధికారులకు విన్నవించుకుంటున్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



పాయకరావుపేట మార్చి 12 మేజర్ న్యూస్.

పాయకరావుపేట పట్టణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైసిపి జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంకా సూర్యనారాయణ,ధనిశెట్టి బాబురావు,పట్టణ అధ్యక్షుడు దనిశెట్టి బాబి,చోడిపిల్లి శ్రీనివాస్,కోడ కోటేశ్వరరావు,దోమాడ సుందర్రావు,కొంకిపూడి రామకృష్ణ,పన్నీరు పాపారావు,వైసిపి అనుబంధ విభాగాల సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎనర్జీ ఎస్ ద్వారా మొక్కల పెంపకం



మునగపాక మార్చి 12 మేజర్ న్యూస్

మండలంలోని మూలపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో మరియు మెయిన్ రోడ్డు నుండి గంగాలమ్మ గుడి వద్దకు వెళ్లే దారిలో సర్పంచ్ బీసెట్టి గంగ అప్పలనాయుడు మరియు కుటమి నాయకులు బీసెట్టి నాగేశ్వరరావు ఎల్లపు రాజేశ్వరరావు సరగడం నాగేశ్వరరావు గారి చేతుల మీదగా కొబ్బరి మొక్కలను వేయడం జరిగింది మన ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందు మరియు మెట్లు సరగడం లీలా. ఎల్లపు ఝాన్సీ. గ్రామ పెద్దలు ఎల్లపు నాయుడు. బీసెట్టి వీరి నాయుడు.బీ వెంకట అప్పారావు మరియు పని చేసే కూలీలు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో అంతా వైఫల్యమే

### -వైకాపా ఆవిర్భావ సభలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ విమర్శ - పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బడ్డుకొండ - ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బడ్డుకొండ



పూసపాటిరేగ, మార్చి 12,మేజర్ న్యూస్:

ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన తెదేపా జనసేన భాజాపా, కూటమి ప్రభుత్వం అన్నిటా వైఫల్యం చెందిందని నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఘాటుగా విమర్శించారు. వైకాపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పూసపాటిరేగ పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలో వైకాపా పార్టీ జెండాను పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ బుధవారం ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు, సమక్షంలో కేక్ ని కట్ చేసి జగన్ ప్రభుత్వం పేదరిక అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వన హామీలను కూడా అమలుచేసి సంక్షేమ రారాజుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. తెదేపా, జనసేన, భాజాపా కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చేక గాలికి వదిలేసారంటూ విమర్శించారు. ప్రజలను వంచించి,మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి వైకాపా ప్రభుత్వానికే పట్టం కడతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, మండల వైస్ ఎంపీపీలు రమేష్, చంటి రాజు, నడిపేన రమణ, సీతారాం, శ్రీరాములు, ఎంపీపీ ప్రతినిధి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి జనార్ధన రావు, త్రినాధ రావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కు మైక్రో స్కోప్ బహూకరుణజి



విశాఖపట్నం, మేజర్ న్యూస్:

సౌత్ ఆసియ ఎల్ పి జి కంపెనీ తమ సామజిక బాధ్యత కార్యక్రంలో భాగముగ శంకర్ ఫౌండేషన్ కు అత్యాధునికమైన మైక్రోస్కోప్ ను, గడప గడపకు ఉచిత కంటి పరీక్ష ప్రాజెక్ట్ కు 60 లక్షల రూపాయలు విరాళము ప్రకటించారు అని డిజిఎం కె బంగారు రాజు పేర్కొన్నారు.ఈరోజు ఆసుపత్రిలో జరిగిన ఒక కార్యక్రమము లో సౌత్ ఆసియ ఎల్ పి జి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్ మఖిఝా మైక్రోస్కోపును ప్రారంభించారు. కంటి వ్యాధి నిర్మూలనలో సమాజానికి శంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ సౌత్ ఆసియ ఎల్ పి జి కంపెనీ శంకర్ ఫౌండేషన్ కు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని మఖిజ పేర్కొన్నారు .శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణ కుమార్ సౌత్ ఆసియ ఎల్ పి జి కంపెనీ ఆసుపత్రికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమము లో సౌత్ ఆసియ ఎల్ పి జి కంపెనీ సి ఎఫ్ ఓ వికాస్ వర్మ , రాంనాథ్, మేనేజర్ , శంకర్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కే రాధా కృష్ణన్ , డిప్యూటీ జనరల్ మేనేజర్లు రమేష్ కుమార్ , వేణు గోపాల్ పాల్గొన్నారు.

## ఈ నెల 14 న 11కేవీ పాతపరదేశి పాలెం ఫీడర్ పై విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్ :

పోలాకి .శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు తేదీ 14.03.2025 శుక్రవారము నాడు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 11కేవీ పాతపరదేసిపాలెం ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల నిమిత్తము పాతపరదేసిపాలెం, కాపులుప్పాడు, కల్లివానిపాలెం ప్రాంతాలలో విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎ.ఇ. ఓ ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు మాతో సహకరించాలని కోరారు.

## మిరియాల పంటకు రూ 1000 ప్రకటించాలి.

### -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సురేంద్ర.



దుంబ్రిగుడ, మార్చి 12 మేజర్ న్యూస్:-

ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న మిర్యాల పంటకు కిలో రూ 1000 లు మద్దతు ధర ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కే సురేంద్ర డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సాగర పంచాయతీ టిక్కిలిబెడ్డలో సందర్శించి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సురేంద్ర మాట్లాడుతూ సీఎం జన్మన్ పథకం ద్వారా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు రూ 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉచిత బస్సుసౌకర్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తోపాటు 18 ఏళ్లు దాటిన మహిళలకు రూ 1500 చొప్పున చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ప్రజలను మోసగించారని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకుడు లింగన్న కె నర్సింగ్ చిన్నయ్య , శ్రీను , చిన్నయ్య, లింగన్న,అస్సు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



అక్కయ్యపాలెం మార్చి 12 మేజర్ న్యూస్

విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 55 వార్డు ధర్మానగర్లో గల లిదివంగత శ్రీ వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి కె.కె రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన అందించిన దివంగత శ్రీ వై.యస్ రాజశేఖర రెడ్డి మరణం అనంతరం ఆయన ఆశయాలను కొనసాగించాలని సదుద్దేశంతో వై.యస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి ఓదార్పు యాత్ర మరియు ప్రజాసంకల్పయాత్ర ద్వారా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రజల ఆశించిన విధంగా అనేక సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించి అండగా నిలిచారన్నారు.వివిధ కారణాలతో ఇప్పుడు అధికారం కోల్పోయినప్పటికి సుమారు 40 శాతం ఓటర్లు పార్టీని విశ్వసించి ఓట్లు వేశారని, మళ్ళీ వచ్చేది మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. అప్పటివరకు ప్రజలకు మన పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు,కో-ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకట రెడ్డి,పైడి రమణ,పీలా వెంకటలక్ష్మీ,మాజీ డైరెక్టర్లు,జిల్లా కమిటీ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు,బూత్ కన్వీనర్లు, సభ్యులు,మహిళలు,యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



అక్కయ్యపాలెం మార్చి 12 మేజర్ న్యూస్

విద్యార్థులు,నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై యువత పోరు నిరసన కార్యక్రమం జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద గల కృష్ణ మందిరం నుండి పాదయాత్రగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రివర్యులు శ్రీ కురసాల కన్నబాబు ,జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,ఇతర ప్రజా ప్రతినిధులు,మాజీ ఎమ్మెల్యేలు,పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు

## పి పి పి పద్ధతిలో నర్సీపట్నం- సబ్బవరం రోడ్డు విస్తరణ

రావికమతం మార్చి 12 మేజర్ న్యూస్ :



నర్సీపట్నం -సబ్బవరం రహదారి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ పద్ధతిలో విస్తరణకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ( డి పి ఆర్ ) తయారు కు రెవెన్యూ, సర్వే శాఖలు సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదేశాలు జారీ చేశారు. రావికమతం, రోలుగుంట బుచ్చయ్యపేట, చోడవరం తాసిల్దారులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఈ రహదారి పొడుగునా గ్రామ పరిధిలో 80 అడుగులు తరువాత 100 అడుగులు మేర పి పి పద్ధతిలో అభివృద్ధికి ఎల్ ఏ ఈ సంస్థకు కాంట్రాక్టు లభించిందిని ఎమ్మెల్యే రాజు తెలియజేశారు. విస్తరణకు సంబంధించి డిపిఆర్ ను సంబంధిత కాంట్రాక్టు పొందిన ఏజెన్సీ తయారు చేస్తుందన్నారు. రోడ్డుకి ఇరువైపులా విస్తరణకు అవసరమైన జిరాయితి, ప్రభుత్వ భూములు ఉన్నవి లేనిది సర్వే సిబ్బంది గుర్తించాలన్నారు. ఈ క్రమంలో భూమిని కోల్పోతున్న వారి వివరాలు, అక్క భవనాలు ఉన్న యెడల వాటిని కోల్పోతున్న వారి వివరాలు, విలువైన చెట్లు తోటలో కోల్పోతున్న ఎడల వాటి వివరాలు తో కూడిన నివేదికను నాలుగు మండలాల రెవెన్యూ సిబ్బంది తయారు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వ స్వామి ఆలయంలో సుదర్శన హెూమం



భీమునిపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్ :

భీమిలి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శ్రీ వారి సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనలు, నిత్య విశేష హెూమములు, అనంతరం ఆయురారోగ్య, ఐశ్వర్య సిద్ధి కొరకు విశేష "సుదర్శన హెూమం"జరిగినది. సాయంత్రం 7 గం కు విశేష హెూమములు, అనంతరం దోపోత్సవం (దొంగల దోపిడీ ఉత్సవం ), తిరుమంగయ్ ఆల్వార్ చరిత్ర పఠనం, తీర్థ ప్రసాద గోష్ఠి జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగగా, ఆలయ అర్చకుల పర్యవేక్షణలో విశేముగా జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరుగా తట్టబంద జంక్షన్ డ్రైనేజీ నిర్మాణ పనులు



రావికమతం మార్చి 12 మేజర్ న్యూస్ :

మండలంలో తట్టబంద జంక్షన్ లో డ్రైనేజీ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అనకాపల్లి, కన్నూరు పాలెం కొత్తకోట ,రావికమతం లను కలుపు ఈ జంక్షన్ నిత్యం రద్దీగా ఉంటుంది. దీంతో గ్రామానికి చెందిన పలువురు జీవనోపాధి కోసం జంక్షన్ కు నాలుగు వైపులా వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకొన్నారు. వీరు క్రమక్రమంగా జంక్షన్ నాలుగు వైపులా పక్క కట్టడాలు నిర్మించుకున్నారు. ఈ కారణంగా జంక్షన్ ఇరుకుగా మారడంతో పాటు డ్రైనేజీ లేక వాడుక నీరు రోడ్డుపై నిలిచిపోయి తీవ్ర దుర్గంధంతో బురదమయింగా మారింది. వర్షం కురిస్తే రాకపోకలకు సైతం ఇ గ్రామస్తులతో పాటు, వాహన చోధకులు కూడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టాల నుంచి బయటపడేందుకు సర్పంచ్ గోకివాడ రమణ సుమారు 50 లక్షల పంచాయతీ నిధులు, ఉపాధి హామీ పథకం నిధులుతో పక్కా డ్రైనేజీ నిర్మాణం తలపెట్టారు. ఈ క్రమంలో ఆర్ అండ్ బి,రెవెన్యూ శాఖ సహకారంతో రోడ్డు ఆక్రమణలు గుర్తించారు. ఆక్రమణదారులును స్వచ్ఛందంగా తొలగిపోవాలని నోటీసులు జారీ చేయించారు. ఒకరిద్దరు మినహా మిగిలిన దుకాణదారులు స్వచ్ఛందంగా అక్రమణలు తొలగించడంతో డ్రైనేజీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి .

## జనసేన పార్టీ విజయోత్సవ సభకు 8,000 మంది తరలింపుకు చర్యలు



పూసపాటిరేగ,మార్చి12, మేజర్ న్యూస్ :

జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటిసారి నిర్వహించనున్న జనసేన పార్టీ విజయోత్సవ సభకు పూసపాటి రేగ మండలం నుంచి ఎనిమిది వేల మంది జన సైనికులను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జనసేన పార్టీ మండల కన్వీనర్ జలపారి శివ తెలిపారు. పార్టీ రాష్ట్ర విజయోత్సవ సభకు జనాల తరలింపు పై తీసుకోవలసిన చర్యల నిమిత్తం కనిమెట్టలో వ్యూహాత్మక సమావేశాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షులు జలపారి శివ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివ మాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత జనసేన పార్టీ రాష్ట్ర సభ తొలిసారి కావడంతో జన సైనికులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.మండలం నుంచి 200 కార్ల వరకు సన్నద్ధం చేయడమే కాకుండా అవసరమైతే ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా శివ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి వాహనాలను పంపించి జన సమీకరణ చేయడం జరుగుతుందని మొత్తం ఎనిమిది వేల మంది వరకు జన సైనికులు తరలివస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## నో స్మోకింగ్ డే ర్యాలీ

తగరపువలస , మార్చి 12, మేజర్ న్యూస్ :

స్థానిక ఒకటవ వార్డు, జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే ర్యాలీ నిర్వహించి అసెంబ్లీలో విద్యార్థులకు నో స్మోకింగ్ డే గురించి వివరించారు. ప్రతి సంవత్సరం మార్చి రెండవ బుధవారం నో స్మోకింగ్ డే నిర్వహించుకుంటామని ధూమపానం మానేయాలనుకునేవారికి సహాయపడటానికి బుధవారం ఆరోగ్య అవగాహన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. "మూడు అంగుళాల సిగరెట్ అది మనల్ని ఏం చేస్తుంది అనుకోవద్దు అదే మనల్ని ఆరడుగుల గోతిలో పడుకోబెడుతుందని మర్చిపోవద్దు", పొగ జీవితాల్ని బూడిద చేస్తుంది. మనపై పెట్టుకున్న వారి ఆశలను కాల్చేస్తుంది." వంటి నినాదాలతో వార్డు లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుగత మల్లిక, ఈగల సంజీవి చాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శొంఠ్యం పంచాయతీ పరిధిలో రోడ్డు పనులు జోరు...



ఆనందపురం మార్చి 12 మేజర్ న్యూస్

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించింది . ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ 1990-1991 సంవత్సరంలో ఆనందపురం మండలం శొంఠ్యాం ఎస్సీ బీసీ కాలనీ లో సుమారు 35 సంవత్సరాల తర్వాత 15 లక్షల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జనసేన పార్టీ భీమిలి ఇంచార్జ్ సందీప్ చొరవతో గ్రామంలో సిసి రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ బొద్దాపు పోలినాయుడు, లెంక రాంబాబు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, మాజీ ఎంపీటీసీ అచ్చిబాబు, బొద్దాపు గోవింద్, వెంకట్రావు, కోరాడ శ్రీను, ముసలి నాయుడు, ,శంకర్ ,రాము ,కనకరాజు, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 న శ్రీ నూకలమ్మ దేవర చాటింపు

భీమునిపట్నం, మార్చి 13, మేజర్ న్యూస్ :



భీమిలీ గ్రామ దేవత శ్రీ నూకలమ్మ దేవర చాటింపు కార్యక్రమం ఈనెల 15 న ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు తెలిపారు. ఈ నెల 27 నుండి 30 వరకు అమ్మ వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చౌదరి సత్యరాజులు మాట్లాడుతూ ఈనెల 15 అనగా శనివారం అర్ధరాత్రి 12 గంటలకు అమ్మవారి దేవరను గ్రామ పుర వీధుల్లో వివిధ నేల వేషాలు తో ఊరేగించి పాత బస్ స్టాండ్ దగ్గర ఉన్న చదును పట్టు వద్దకు ఆదివారం తెల్ల వారి నాలుగు గంటలకు అమ్మవారి దేవరను ఉంచు తామని తెలియజేశారు.

# హైస్కూల్ ప్రహరీ ఏర్పాటు చేసి

## -కాలువను పూడ్చండి పీఎం శ్రీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



ఆనందపురం మార్చ్ 12 మేజర్ న్యూస్

ఆనందపురం హైస్కూల్ పడిపోయిన ప్రహరీ గోడను ఏర్పాటు చేసి నీరు పోయే కాలువను పూడ్చాలని గ్రామస్తులు పేర్కొన్నారు. బుధవారం హై స్కూల్ పీఎం శ్రీ కింద‌ం మంజూరైన నిధుల పనులను పిఈటి ప్రసాద్ ఆధ్వర్యంలో చేపడుతున్నారు మైదానాన్ని చదును చేసే ప్రక్రియలో హైస్కూల్ తూర్పు పక్కన ఉన్న కాలువను పూడ్చి పనులను చేపడుతున్నారు ఈ మేరకు సమీపంలో ఉన్న కాలనీవాసులు ముందుగా ప్రహరీ ఏర్పాటు చేసి అనంతరం కాలువను పోడ్చాలని ఉపాధ్యాయులను నిలదీశారు ప్రహరీ ఏర్పాటు చేయకపోవడంతో వర్షపు నీరు నేరుగా కోలనీలోకి ప్రవహించి ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ముందుగా ప్రహరీ ఏర్పాటు చేయాలని కోరారు ఈ మేరకు ప్రసాద్ పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం.

## -స్థానిక ప్రగతి భవన్ లో వేడుకలు.



పలాస,మార్చి 12,మేజర్ న్యూస్.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.స్దానిక ప్రగతి భవన్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులు,కార్యకర్తలుతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం వైఎస్ఆర్ స్కేర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహం వద్దకు చేరుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వర్ధిల్లాలి,వర్ధిల్లాలి వైఎస్ఆర్ పార్టీ వర్దిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి,మండల అధ్యక్షులు దువ్వాడ రవికుమార్,గొండు మెహన్, అంబటి ఆనంద్, పప్పల ప్రసాద్ రెడ్డి,బెల్లాల శ్రీను, కొర్ల మురళి,బిమ్మిడి దుర్యోధన రావు,కర్రి గోపాలకృష్ణ, బమ్మిడి సంతోష్ కుమార్,మార్పు యుగంధర్, ఆర్ట్స్ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి శాంతి దామంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

గాజువాక ,మార్చి 12,మేజర్ న్యూస్



సమతా నగర్ షిరిడి సాయి శాంతి ధామం లో ఏకాదశ వారోత్సవాలు ముగింపులో భాగంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఏకాదశి వారోత్సవాల్లో చివరి రోజు అయిన బుధవారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాస రావు , శాంతారావుల చే బాబా వారికి ఉదయం 5 గంటలకు కాకడ హారతి , షిరిడి సాయిబాబా కు విశేషా అలంకరణ, విశిష్ట పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పాలు బియ్యంతో భక్తులు స్వయంగా బాబా వారికి అభిషేకం చేశారు. సాయిబాబా, దత్తాత్రేయ, ఆంజనేయస్వామి కీ హెూమాలు మహా పూర్ణహుతి అనంతరం మహా కుంబాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది. సాయంత్రం సంధ్య హారతి, పరస కోలాటం, పుష్పయాగం, వేదాశీర్వచనం అనంతరం బాబాకు శేజ్ హారతి, ఊంజల సేవ, ప్రసాద వితరణతో పరిపూర్ణంగా షిరిడి సాయి శాంతి ధామం ఏకాదశ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొల్లి సత్యంబాబు, ఉపాధ్యక్షులు బి. రవి శేఖర్, కోశాధికారులు పి .సత్యనారాయణ, బి .రామకృష్ణ, మాజీ అధ్యక్షులు బి. లోకేందర్ రెడ్డి, నక్కా లక్ష్మణరావు, బండి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. గుణేశ్వరరావు, కమిటీ సభ్యులు ,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డేపల్లి ఆశయ సాధనకు కృషి చేయాలి.

## -మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. -ఘనంగా మాజీ ఎంపీ బొడ్డేపల్లి జయంతి వేడుకలు.



పలాస,మార్చి 12,మేజర్ న్యూస్.

దివంగత నేత మాజీ ఎంపి బొడ్డేపల్లి రాజగోపాల్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. బొడ్డేపల్లి రాజగోపాల్ జయంతి సందర్భంగా కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ సమీపంలో గల బొడ్డేపల్లి విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వైకాపా నాయకులు,కార్యకర్తలుతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్డేపల్లి రాజగోపాల్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఆయనతో పాటు వైకాపా నాయకులు శిష్టు గోపి,బోర బుజ్జి,బడగల.బల్లయ్య,పోతనపల్లి హరి,మార్పు యుగంధర్,సనపల సింహాచలం, బమ్మిడి దుర్యోధనరావు, బమ్మిడి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు బొడ్డేపల్లి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరరావు,డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు బొడ్డేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,బొడ్డేపల్లి రాజగోపాల్ జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోణంకి శ్రీనివాసరావు,సంబాళ్ల కోదండరావు,బమ్మిడి తాతారావు,కణితి దామోదర్,పైల శ్రీనివాసరావు, కవిటి సూర్యనారాయణ,బి.హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లబ్ధిదారులకు అదనంగా ప్రభుత్వ రాయితీలు




అనందపురం మార్చ్ 12 మేజర్ న్యూస్

హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనముగా రాయితీ మండల స్పెషల్ అధికారి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ సత్తిబాబు తెలిపారుబుధవారం ఆనందపురం మండలం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హౌసింగ్ సైట్లను పరిశీలించారు ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇల్లులు పూర్తికానివారు ఎస్సీలకు 50,000 అదనంగాను ఎస్టీలకు 75,000 బీసీలకు 50,000 పర్వత ప్రాంతపు షెడ్యూల్ కులాల చెందినవారు లక్ష రూపాయలు చొప్పున అదనపు రాయితీపై అందిస్తుందన్నారు వీటితో మిగిలిపోయిన హౌసింగ్ లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు వీటిపై సచివాలయం పరిధిలో సర్వేలు జరుగుతున్నాయని సర్వే అనంతరం నిధులు మంజూరై వెంటనే పనులు ప్రారంభించాలన్నారు ఆనందపురం హౌసింగ్ ఏఈ శ్యాంసుందర్ మాట్లాడుతూ మండలంలోని 2519 ఇల్లులుగాను 1216 ఇల్లులు పూర్తయ్యాయని ఇంకా సుమారుగా 1300 ఇల్లులు వివిధ దశల్లో ఉన్నాయని వీరందరూ ఈ రాయితీకి అర్హులు అన్నారు ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ వి జానకి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఇఓపిఆర్డి సత్యనారాయణ హౌసింగ్ ఏఈ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

# కోరం లేక మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాయిదా.

## -సమావేశానికి వైకాపా కౌన్సిలర్ లు డుమ్మా.



పలాస,మార్చి 12,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయం భవనంలో బుధవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశం వాయిదా పడింది.సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు డుమ్మా కొట్టారు.వైకాపా కౌన్సిలర్లు సమావేశానికి డుమ్మా కొట్టడంతో మున్సిపల్ బడ్జెట్ సమావేశం ముచ్చటగా మూడవ సారి వాయిదా పడింది.మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వైకాపా కౌన్సిలర్లు డుమ్మా కొట్టడం,కేవలం 12 మంది సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరుకావడంతో కోరం లేని పరిస్థితిలలో చైర్మన్ బల్ల గిరిబాబు సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశం జనవరి,ఫిబ్రవరి నెలలలో నిర్వహించినప్పటికీ అప్పుడు ఎన్నికల కోడ్ ఉన్నందున వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు.బుధవారం సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ కోరం కు 17 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 12 మంది సభ్యులు హాజరుకావడంతో సభా నిభందనలు మేరకు వాయిదా వేయడం జరిగిందన్నారు.వరుసుగా ఒక అంశంపై మూడు సార్లు సమావేశం వాయిదా పడే సందర్భంలో ఈ వ్యవహారం జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వద్దకు వెళు తుందని,ఈ అంశంపై ఉన్నతాధికారులు నిర్ణయం మేరకు నిర్ణయం తీసుకోవడం జురుగుతుందని ప్రకటించారు.ఈ సమావేశంలో కమీషనర్ ఎన్.రామారావు, కౌన్సిలర్ లు దువ్వాడ శ్రీకాంత్,గురిటి సూర్యనారాయణ,తంగుడు ఆశాలత,జోగ త్రివేణి,సప్ప.అమ్మోజి,డిక్కల ఆనందరావు,సవర సోమేశ్వరరావు,బల్ల రేవతి, శార్వాణ.గీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## - పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించండి- ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు- పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



శ్రీకాకుళం, మార్చి 12, మేజర్ న్యూస్:

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పదోతరగతి పరీక్షలకు ఈ నెల 15న హాజరయ్యే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సామాజిక, వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. లావేరులోని అదపాక, తామాడ, ఎచ్చెర్లలోని ఎస్ ఎస్ ఆర్ పురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు పరీక్ష సామగ్రిని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవితకు పదో తరగతి పునాది వంటిదన్నారు. ఇక్కడ ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు వేసుకోవచ్చునని సూచించారు. మంచి మార్కులతో ఉత్తమ లక్ష్యాలను సాధించి మీమీ తల్లిదండ్రులకు, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్ నర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు పిల్లలకు అందించారు. ప్రతీ ఏటా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడం ఆనవాయితీగా వస్తోందని, అదే మాదిరిగా ఈ ఏడాది కూడా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేస్తామని వివరించారు. సూర శ్రీనివాసరావు చేస్తున్న సేవ పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతున్నారు.

# నేడు కొత్తకోటలో విద్యుత్ సరఫరా నిలిపివేత ఏఈ నందన్



రావికమతం మార్చి 12 మేజర్ న్యూస్:

మండలంలో కొత్తకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఇపిడీసీఎల్ నర్సీపట్నం ఈ రామకృష్ణారావు మండల ఏఈ నందన్ బుధవారం తెలిపారు. దొండపూడి ఫిడర్ విభజన పనులకు కారణంగా గురువారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం మూడు గంటల వరకు సరఫరా నిలిపిస్తున్నామని వీరు తెలిపారు. ఈ కారణంగా టీ.అర్జాపురం,, దొండపూడి, గంపవానిపాలెం జెడ్ కొత్తపట్నం తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# ఆర్ అండ్ బి అధికారుల హెచ్చరికబోర్డులు సైతంబేకాతర్



గొలుగొండ మార్చి 12 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గల లింగంపేట గ్రామ పంచాయితీ లోఆర్ అండ్ బి పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించొద్దని ఆర్ అండ్ బి అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఆ బోర్డులను వెనక్కు తిప్పి. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగితే లోకమంతా చీకటి అన్నట్లుగా. ఈ ఆక్రమణదారులు వ్యవహరిస్తున్నారు . బోర్డులు పెట్టిన తర్వాత కూడా ఆక్రమణలు యదేచ్ఛగా జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు ఇదే మార్గంలో పలుమార్లు తిరిగి చూసినప్పటికీ పట్టించుకోకపోవడాన్ని. ఆర్ అండ్ బి అధికారులకు భారీగా ముడుపులందయని లింగంపేట పంచాయతీ గ్రామ ప్రజల అభిప్రాయపడుతున్నారు ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రములపై దృష్టి సారించి కడుతున్న పక్కా భవనాలను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బుద్ధగయ టెంపుల్ యాక్ట్ 1949ను రద్దు చేయాలని వినతి



గాజువాక, మార్చి 12 ,మేజర్ న్యూస్

బుద్ధగయ టెంపుల్ యాక్ట్ 1949ను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.కూర్మన్నపాలెం మహనీయుల కూడలి వద్ద బీహారలో బుద్ధ గయ వద్ద నెలకొని ఉన్న బుద్ధమెయిన్ టెంపుల్ ను సనాతన బ్రహ్మణ ఆధిపత్య శక్తుల వారు ఆక్రమించుకోవడాన్ని నిరసిస్తూ, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, బాబాసాహెబ్ మనవడు యశ్వంతరావు అంబేద్కర్ ఆధ్వర్యంలో నిరసనకు పిలుపు నిచ్చారు. మాటూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా కూర్మనపాలెం కూడలి లో ఉన్న అంబేద్కర్ , బుద్ధుని విగ్రహాల ఎదుట నిరసన తెలియజేస్తూ విగ్రహాలకు వినతిపత్రం అక్కడినుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి బుద్ధగయ టెంపుల్ యాక్ట్ 1949 ని రద్దు చేసే విధంగా సహకరించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేబీఆర్ అంబేద్కర్, పి. పెంటారావు, పాపాజి మాస్టర్, బాల భాస్కరరావు, సంపూర్ణం, ధర్మారావు, పరంధామయ్య, బి ఎ స్వామి, నందుకోళ్ళ అప్పారావు, ఎం. మోహన రావు, వుర్ల శేఖర్, పి. వెంకటరావు, రమేశ్, రవికుమార్, బి గణపతిరావు, పి అప్పారావు, పీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి రెండున్నర పుస్తెలతాడు చోరి.

పలాస,మార్చి 12,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కోసంగిపురంలో నివాసం ఉంటున్న దుంపల అప్పన్న భార్య యశోద ఇంటికి వెళ్లే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బుధవారం స్కూటీపై ఇంటికి దిగబెడతానిని నమ్మబలికి యశోధ మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారం పుస్తెలతాడును చోరీ చేసి పరారీ అయ్యాడని యశోధ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆమె తెలిపిన వివరాల ప్రకారం కొసంగిపురంలో భర్త అప్పన్నతో నివాసం ఉంటున్న యశోద తన భర్తకు కిడ్నీలు పాడవడంతో ఈ నెల 11వ తేదిన కిడ్నీ ఆసుపత్రిలో చేర్పించి 12వ తేది ఉదయం 6.30 సమయంలో బట్టలు తెచ్చుకోవడానికి ఇంటికి వెళ్లే క్రమంలో పాతజాతీయ రహదారిలో నడిచి వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తి ఎక్కడకు వెళతావని అడిగి ఆయన స్కూటీపై ఎక్కించుకొని ఇంటిలో దింపుతానిని నమ్మబలికి కోసంగిపురం వైపు వెళ్లకుండా శివాలయం వద్ద ఉన్న మట్టిరోడ్డుకు తీసుకువెళ్లి తనను బెదిరించి తన మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడు చోరీ చేసి పరారీ అయ్యాడని,అనంతరం తమ బందువులకు విషయం తెలిపి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గుర్తుతెలియని వ్యక్తి హెల్మెట్ ధరించలేదని చూస్తే గుర్తుపట్టగలనని యశోధలో ఫిర్యాదులో పేర్కొనడంతో కాశీఊ పొలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# జిల్లా పరిషత్ యాజమాన్యం పరిధిలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగ కుటుంబాలకు సాంఘిక భద్రతా పథకం కింద ఉద్యోగ నియమక ఉత్తర్వులు



శ్రీకాకుళం, మార్చి 12, మేజర్ న్యూస్:

జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి పిరియా విజయ జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం లో ఉపాధ్యాయులు గా/ ఉద్యోగులుగా వివిధ కేడర్లలో పనిచేస్తూ సర్వీస్ లో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులలో అర్హత గల ఒకరికి సాంఘికా భద్రతా పథకం క్రింద ఉద్యోగం కల్పించుటలో భాగముగా శ్రీమతి పాలక దమయంతి, భర్త లేటు కుండంగి రాధాకాంత రావు, ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, సీతంపేట వారిని ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం,సరుబుజ్జిలి లోను , మక్క అప్పలనాయుడు , తండ్రి లేటు సుర్యనారాయణ , ఆఫీస్ సబార్డినెట్, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం వారిని , ఆఫీస్ సబార్డినేట్ గా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళం లోను , అదే విధముగా ల%శీ%డ కోటేశ్వర రావు, తండ్రి లేట్ జగ్గారావు, ఆఫీస్ సబార్డినెట్, జి.ప.ఉన్నత పాఠశాల, కొలిగాం వారిని, ఆఫీస్ సబార్డినేట్ గా జి .ప.ఉన్నత పాఠశాల, కొలిగాం , ఇచ్చాపురం మండలం లోను నియామకాలు చేస్తూ నియామకపు ఉత్తర్వులను, అందజేసియున్నారు.పైన సూచించిన కొత్తగా నియామకము కాబడిన అభ్యర్ధి/అభ్యర్ధిని లు చక్కగా నిబద్దతతో పని చేస్తూ, మీరు పని చేయబోవు సంస్థకు జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యానికి మంచి పేరు , ప్రతిష్ట లు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఒ %వా.చీ.ఎ% శ్రీధర్ రాజా , %జ% సెక్షన్ పరిపాలనాధికారి రమేష్ మరియు సిబ్బంది ఉద్యోగ నియామక పత్రాలు పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు పై దాడులు మద్యం బాటిల్ స్వాధీనం

## -కృష్ణ దేవి పేటవై తార్కేశ్వరరావు

గొలుగొండ మార్చి 12 మేజర్ న్యూస్



గొలుగొండ మండలం లోసిహెచ్ నాగపురం గ్రామ పంచాయతీలో గ్రామానికి చెందిన గంట్ల బుచ్చిబాబు అనే వ్యక్తి యొక్క బెల్ట్ షాప్ పై రైడ్ చేసి 08 క్వాటర్ బాటిల్స్ ను సీజ్ అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై తారకేశ్వరరావు తెలిపారు

# జిల్లాలో గృహ నిర్మాణాలకు ఊతం

## -అదనపు ఆర్థిక సహాయం ప్రకటించిన కలెక్టర్



శ్రీకాకుళం, మార్చి 12, మేజర్ న్యూస్:

స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ప్రభుత్వం జీఓఆర్టీ నెంబర్ 9 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకాల క్రింద ఇప్పటికే ఇళ్ళు మంజూరు చేయబడి, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి లబ్ధిదారులకు సహాయం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50,000, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75,000, పీవీటీజీ లబ్ధిదారులకు రూ. 1,00,000 అదనంగా ఇంటి నిర్మాణం కోసం అందించనున్నామన్నారు. ఈ ఆర్థిక సహాయం 10.12.2024 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుంది. కలెక్టర్ ఇంకా ఏమన్నారంటే, "పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ అదనపు ఆర్థిక సహాయం లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడుతుంది" అని చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత బిల్లులను వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు. అధికారులు కూడా ప్రజా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే నెలాఖరు నాటికి 12,685 గృహాలు పూర్తి చేయాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికే ఈ అదనపు ఆర్థిక లబ్ధి వర్తిస్తుంది. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేస్తారు. "లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలి" అని కలెక్టర్ అన్నారు. విలేకరుల సమావేశంలో హౌసింగ్ పీడీ నగేష్ కూడా ఉన్నారు.

# పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం



మార్చి 12 మేజర్ న్యూస్

మండలం మునగపాక గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు, తరువాత పార్టీ జెండా ఆవిష్కరణ %అ%కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ఢ% అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు .బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు, సూపర్ సిక్స్ పథకాలు ఏమీ అమలు చేయకుండా , రైతు భరోసా,అమ్మ ఒడి, ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రియంబర్స్మెంట్,చేయూత, వంటి పథకాలు ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు, ఈ కార్యక్రమంలో ఆడారి గణపతి అచ్చం నాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు,దాసరి అప్పారావు,బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు,పథకం శెట్టి రామ జోగినాయుడు, వైసిపి నాయకులు దొడ్డి వరాహ, మొల్లేటి నారాయణరావు, మల్ల సంజీవరావు,దొడ్డి బుజ్జి,బొడ్డేడబుజ్జి, పిట్ట మంగారెడ్డి,కాంద్రేగుల జగన్, ఆడారి కాశి బాబు,చీరా రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు

# వమ్మరవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయండి ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే శంకర

గార, మార్చి 12, మేజర్ న్యూస్:



శ్రీకాకుళం నియోజకవర్గంలో గార మండలం వమ్మరవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయడానికి నిధుల అవసరం ఉన్నందున నిధులు మంజూరు చేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కలుసుకొని వినతి పత్రాలు అందించారు. అంతేకాకుండా బ్రహ్మకుమారీస్ సమస్యలను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించవలసిందిగా మరో వినతి పత్రాన్ని కూడా అందించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు శంకర్ తెలిపారు.

# వ్యవసాయ యంత్ర పరికరాల పథకం

## -సద్వినియోగం చేసుకోండి మండల ఏవో సంధ్యా రత్నప్రభ

ఆనందపురం మార్చి 12 మేజర్ న్యూస్

వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందజేయడం జరుగుతోందని మండల వ్యవసాయ అధికారి సంధ్యారాత్న ప్రభ తెలిపారు. ఈ పథకంలో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు(మందు క్యాన్లు), పవర్స్ స్ప్రేయర్లు (పెట్రోల్ పంపులు )అదేవిధంగా ట్రాక్టర్ కు జతపరిచే పనిముట్లు లభ్యతలో ఉన్నాయి ఈ పరికరాలను రాయితీపై పొందాలనుకునేవారు ఆయా గ్రామాలలో ని సమీప రైతుసేవ కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించాలని ఈ పథకం ద్వారా ఒక రైతుకి ఒక పరికరం మాత్రమే నన్ను చేస్తారని, ఈ నేపథ్యంలో తమకు అవసరమైన పరికరాన్ని రైతులు ఎంపిక చేసుకోవాలి. ఇందుకోసం పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలి. ఆధార్ తో అనుసంధానమైన ఫోన్ నెంబర్ ను ఇవ్వాలి. గత మూడు ఏళ్లలో ఈ పంటలో నమోదు కావడంతోపాటు భూసార పరీక్ష కార్డు ఒక ఏడాది అయినా నకలు సమర్పించాలి. ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందినవారైతే సంబంధిత కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి. ఆయా వివరాలతో సిబ్బంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ .సంధ్య రత్నం ప్రభ తెలిపారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడను కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

## -శాసనసభ కార్యకలాపాలపై పలు విషయాలు చర్చ



నర్సీపట్నం, మార్చి 12 మేజర్ న్యూస్:

అమరావతిలో స్పీకర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. ఈరోజు శాసనసభా సమావేశాలు వాయిదా పడిన తర్వాత శాసన సభాపతి గారిని మర్యాదపూర్వకంగా స్పీకర్ చాంబర్లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సభా కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వారితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమ రాజు గారు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ గారు, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర గారు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి: శాసనసభలో ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, మార్చి 12, మేజర్ న్యూస్ :

శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం వద్ద నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాలను త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని శాసనసభలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ కోరారు. శాసనసభలో మాట్లాడుతూ 2014 -15 సంవత్సరంలో ఈ కళాశాల శాంక్షన్ అయ్యి 2016 లో పనులు ప్రారంభించారని, తొలి విడత 5 కోట్లు విడుదల చేశారని కాంట్రాక్టర్ పనులు ప్రారంభించిన తర్వాత కేవలం రెండు కోట్లే రిలీజ్ చేశారని అక్కడితో పని ఆగిపోయిందని తెలిపారు. ఇంకా బకాయి 11 కోట్లు ఉందని, సకాలంలో పనులు చేయలేదని కాంట్రాక్టర్ ని టెర్మినేట్ చేశారని తెలిపారు. ప్రస్తుతం 20 కోట్లు నిధులు మంజూరు చేస్తే జిల్లా వాసులకు నర్సింగ్ కళాశాల అందుబాటులో వస్తుందని, పాత కాంట్రాక్టర్ పనులు సకాలంలో పూర్తి చేస్తానని కలవడం జరిగిందని అందువల్ల రీ టెండర్ లేకుండా పాత కాంట్రాక్టర్, టెర్మినేషన్ తొలగించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని కోరారు. కేవలం గ్రౌండ్ వర్క్ పిల్లర్స్ వరకు మాత్రమే పనులు జరిగాయని ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి నిధులు మంజూరు చేస్తే ఒక సంవత్సరంలో పనులు పూర్తవుతాయని దీనిపై ప్రత్యేక దృష్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేపట్టాలని శంకర్ కోరారు.

# నియోజవర్గంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి: శాసనసభలో ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, మార్చి 12, మేజర్ న్యూస్:

శ్రీకాకుళం నియోజకవర్గంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని పట్టణంలో 133 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అసెంబ్లీలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారం ఉండేటప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చారనీ,. అయినప్పటికీ 2019 నుంచి 24 వరకు జగన్ రెడ్డి పరిపాలనలో విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైందని దాని పరిణామం విద్యుత్ సమస్యలు పెరిగిపోయాయని, తెలిపారు. శ్రీకాకుళం పట్టణం శ్రీకాకుళం రూరల్ గార మండలాల్లో తీరప్రాంతాల్లో కరెంటు వైర్లు తుప్పు పట్టి, ఏ క్షణంలోనైనా తెగిపోయే ప్రమాదం ఉందని, వెంటనే మార్చవలసిన అవసరం ఉందని కోరారు. పట్టణంలో 133 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి నియోజకవర్గంలో సమస్యని పరిష్కరించాలని విద్యుత్ శాఖ మంత్రి దీనిపై దృష్టి సారించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మడ అడవులను అభివృద్ధి చేయాలి

## -జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి ప్రతినిధిమార్చి 12, మేజర్ న్యూస్:

సముద్రతీర ప్రాంతాలలో మడ అడవుల అబివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం, రాంబిల్లి మండలం, లాలంకోడూరు గ్రామ పంచాయతీ, సీతపాలెం తీరప్రాంతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి పథకం మరియు వాస్కా ప్రాజెక్టు ఆధ్వర్యములో ఏర్పాటుచేసిన మడ అడవుల అభివృద్ధి పథకం కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మడ అడవులు చాలా కీలకమని తెలిపారు. వాటిని కాపాడుకోవాలని, లేని చోట్ల అబివృద్ధి చేయాలని తెలిపారు. పర్యావరణ సమతున్యం కాపాడుటలోను, ప్రకృతి విపత్తుల సమయంలో నష్టతీవ్రత తగ్గించుటలో మడ అడవులు కీలకమని తెలిపారు. మడ అడవుల పెంపకం వలన నేల కోతను తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం మరియు కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించడంతో పాటు గ్రామీణ జనాభాకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో మడ అడవులు అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షాడబ్బది వేల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జి.ఐ.జెడ్. జర్మనీ ఫౌండేషను మరియు భారత ప్రభుత్వం వారి సహకారంతో నిర్వహించబడుతుందని, ఈ మడ అడవులు పెంపకమునకు సంబందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని %వీ.ా%. స్వామినాథన్ ఫౌండేషన్, చెన్నై వారు సమకూర్చడం జరుగుతుందన్నారు. నాటిన మొక్కలను ప్రజలు జాగ్రత్తగా సంరక్షించాలని తెలిపారు. తీరప్రాంతం వెంబడి గ్రీన్ వాల్ను రూపొందించడానికి మడ అడవులు పెంపకం ఎంతో సహాయపడటం తో పాటు తుఫానులు మరియు సునామీ వంటి విపత్తుల నుండి రక్షణ కల్పిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పథక సంచాలకులు పూర్ణిమ దేవి, %వీ.ా% స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సైంటిస్ట్ డాక్టర్ నాగరాజన్, వాస్కా ప్రాజెక్టు స్టేట్ కోఆర్డినేటర్ వనపర్ల సంతోష్ కుమార్, ఎంపీడీఓ విజయ మాధురి, గ్రామ సర్పంచ్ గుణా, ప్లాంటేషన్ మేనేజర్ సురేష్, వాస్కా జిల్లా సిబ్బంది దండే ప్రసాద్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇకపై రాష్ట్ర పండుగ గా నూకాలమ్మ జాతర



అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 12, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఈ ఏడాది కొత్త అమావాస్య జాతర రాష్ట్ర పండగ చెయ్యాలని ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జీవో కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పంచలోహ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు, గుడి ఆవరణలో బాణాసంచిక కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఉపకమిషనర్, ఆలయ ఈవో, ఎన్ సుజాత, పండగ ప్రత్యేక అధికారి కె శోభారాణి, కుటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం- 2.0 కార్యక్రమం

అనకాపల్లి ప్రతినిధి మార్చి 12 మేజర్ న్యూస్



ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు నవోదయం2 కార్యక్రమంలో భాగంగా బుధవారం కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామం లో, గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తులకు కళా జాతర ద్వారా నాటుసారాకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖపట్నం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %ఊ% ఎక్సైజ్ డి.శ్రీరామ చంద్ర మూర్తి మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రోహిబిషన్ చట్టం-1995 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా సంబంధిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేయాలి అని, ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా రహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం- 2.0 కార్యక్రమానికి అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రోహిబిషణ్ మరియు ఎక్సైజ్ అధికారి వి.సుధీర్ , అనకాపల్లి స్టేషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై. లక్ష్మన్నాయుడు, కశింకోట పోలీసు ఎస్సై మనోజ్ , ఎక్సైజ్ ఎస్సైగణేష్, గ్రామ సర్పంచ్ గున్నయ్య నాయుడు , గ్రామ పెద్దలు సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, రమణ, గోవింద రావు , మహిళా పోలీస్, , ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# మైనారిటీ వర్గములకు 14వ తేదీన జరగవలసిన జాబ్ మేళా వాయిదా

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్:

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు సోసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఎస్ ఇ ఈ డి ఏ పి) వారి ద్వారా మార్చి 14వ తేదీన గవర్నమెంటు డిగ్రీ కాలేజీ, చోడవరం నందు జరగవలసిన జాబ్ మేళా ను వాయిదా వేయడమైనదని, తదుపరి తేదీని త్వరలో తెలియజేయడం జరుగుతుందని మైనారిటీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షంసున్నీసా బేగమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ..

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పద్మనాభం,మార్చి 12,మేజర్ న్యూస్ :

పద్మనాభం మండలం వైఎస్ఆర్సిపి మండల కార్యాలయం వద్ద బుధవారం వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, జడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు ఆధ్వర్యంలో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించి సుమారు 15 సంవత్సరాలు అవుతున్నప్పటికీ వైఎస్ఆర్సిపి పార్టీ అధికార పక్షంలో అయినా,ప్రతిపక్షంలోని అయినా ప్రజల పక్షాన పోరాటం చేసి,ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయిందని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదవాడి పరిస్థితి మరింత దయనీస్థితిలోకి మారిపోయిందని వారన్నారు. మరల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి పేదవాడికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి కార్యకర్తకు మన నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను మనకు అన్నివేళలా అందుబాటులో ఉండే వ్యక్తని,కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ఆదుకునే మనిషిని, మన నాయకుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అందరికీ మేలు చేసిన వ్యక్తిని, మరల మన పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి మేలు జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 24 కేజీల గంజాయి స్వాధీనం..

## - ఒడిస్సా నుంచి గుజరాత్ కు గంజాయి రవాణా.- గంజాయి రవాణా, వినియోగం పై ఉక్కుపాదం.- సీఐ జె. శ్రీనివాసరావు..

నరసన్నపేట మార్చి 12 మేజర్ న్యూస్ :



నరసన్నపేట మండలం మడపాం టోల్ ప్లాజా వద్ద బుధవారం నిర్వహించిన వాహన తనిఖీలలో 24 కేజీల గంజాయి పట్టుబడినట్లు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో తెలియజేశారు . విశ్వసనీయ సమాచారం మేరకు గంజాయి రవాణా పై నిఘా పెట్టిన పోలీసులు మడపాం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిస్సా ప్రాంతానికి చెందిన తోఫాన్ కటాయ్ (25) ఒక వాహనం దిగి పారిపోతుండగా నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోని పోలీసులు ఆ వ్యక్తిని వెంబడించి పట్టుకుని, అతని నుండి 24 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలియజేశారు. ఒడిస్సా బరంపురం నుండి గుజరాత్ లోని సూరత్ కు గంజాయి తరలిస్తున్నట్లు, పోలీస్ విచారణలో తేలిందని గంజాయి రవాణా చేస్తున్న తోఫాన్ కటాయ్, ఒడిస్సా లోని గంజాం జిల్లా శుభలై గ్రామం నాచున్ బడియా ప్రాంతానికి చెందిన వాడని, ఈయన ఒడిస్సాలో గంజాయిని తక్కువ ఖరీదుకు కొని, గుజరాత్ లోని సూరత్ లో అధిక మొత్తంలో విక్రయించేందుకు రవాణా చేస్తున్నట్లు పోలీస్ విచారణలో తెలిసిందని సీఐ అన్నారు. గంజాయి వినియోగంపై నిఘా పెంచాం :: నరసన్నపేట ప్రాంతంలో గంజాయి రవాణా, అమ్మకము, వినియోగము పై ఖచ్చితమైన సమాచారం పోలీసుల వద్ద ఉందని, నరసన్నపేట ప్రాంతంలో మూడు చోట్ల గంజాయి హాట్స్పాట్లు గుర్తించడం జరిగిందని జమ్ము జంక్షన్, వంశధార నగర్, సంతపేట ప్రాంతాలలో నిఘా పెంచినట్లు సిఐ తెలియజేశారు. నరసన్నపేట పరిసర ప్రాంతాల్లో గంజాయి పై గట్టిగా ఏర్పాటు చేశామని, అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారిస్తామని, గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని సీఐ శ్రీనివాసరావు అన్నారు. ఈ పత్రిక సమావేశంలో ఎస్సై దుర్గాప్రసాద్, ఏ ఎస్ ఐ అసిర్ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ దాలినాయుడు, పోలీసులు పాల్గొన్నారు.

# 40 కోట్లతో రక్షిత మంచినీటి పథకాలు

## నిర్మాణాలు నీటి ఎద్దలు నిర్మూలనకు కంట్రోల్ రూములు

## పేదరిక నిర్మూలనకె సర్వేలు జిల్లా పరిషత్ సీఈవో ఆర్ వెంకటరమణ



<u>రామభద్రపురం, మార్చి 12, మేజర్ న్యూస్</u>

జిల్లాలోఈదాది కాన్ఫరెన్స్ ప్రొటెక్టివ్ వాటర్ స్కీం కింద 40 కోట్లతో 34 పథకాలు మంజూరైనట్లు జిల్లా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికారి ఆర్ వెంకటరమణ తెలిపారు నీటి ఎద్దుడి ఎక్కువ ఉన్న మండలాల్లో ఈ పథకాలు మంజూరు చేయనున్నామని తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరితో మాట్లాడుతూ 16వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పథకాలు మంజూరు అయ్యాయని తెలిపారు అలాగేఈఏడాది తాగునీటి ఎదిడినివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు ఇందులో భాగంగా ప్రతిమండలంలో క్రాప్ ప్రోగ్రాంద్వారా బోర్లు మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు 15వ ఆర్థిక సంఘం నిధులతో అయ్యా మండలం నీటి ఎదిడికి సంపాదించి ఖర్చులు పెట్టుకోవచ్చని తెలిపారు ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్య ఉంటే కంట్రోల్ రూమ్ కు ఫోన్ కాల్ చేయాలని సూచించారు అలాగే ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో మండలంకు సంబంధించి ఒక మ్యాప్ ప్రదర్శించాలని ఈ మ్యాప్ లో హైస్కూల్లో రోడ్లు ఇతర సమాచారం పొందుపరచాలని సూచించారు పి ఫోర్ సర్వే పై అపోలో వద్దని పేదరిక నిర్మూలన కోసమే ప్రభుత్వం ఈ సర్వే చేస్తుందని దీనివలనఏటువంటి సంక్షేమ పథకాలు రద్దు అవ్వని ప్రజలందరూ ఈ సర్వే పై ఆందోళన చేదనవసరం లేదని సూచించారు జిల్లాలో ఇప్పటివరకు ముప్పింది పాయింట్ 85శాతం పి, 4సర్వే పూర్తయిందని తెలిపారు జిల్లాలో డిజిటల్ అసిస్టెంట్ పోస్టులు కొరత ఉన్నదని త్వరలోనే భర్తీచేస్తామని తెలిపారు ఎస్ డబ్ల్యూ ఈ సి పై అధికారులు దృష్టి సారించి సంపద సృష్టించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని కోరారు ఈ కేంద్రాల్ల వద్ద ఒక బోరు నిర్మాణం చేపట్టి దీనిని బలపత%శీ% చేయాలని కోరారు మండల పరిషత్ కార్యాలయం పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం డిపిఆర్పి డిస్టిక్ కో ఆర్డినేటర్ డీవీకే పట్నాయక్ ఎంపీడీవో రత్నం ఏవో సన్యాసిరావు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపుశ్రీరామ లునాయుడు శ్రీనివాసు సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెరుమాలిలో విజయవంతంగా నేత్ర వైద్య శిబిరం

<u>తెర్లాం మార్చి 12 (మేజర్ న్యూస్ )</u>

ప్రపంచ గ్లకోమా నివారణ వారోత్సవాలలో భాగంగా ల పెరుమాలి పీహెచ్సీ ఆవరణలో బుధవారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది.. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సామంతుల



వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరానికి పలు గ్రామాలనుంచి కంటి రోగులు హాజరయ్యారు .ఈ సందర్భంగా 32 మందికి తనిఖీలు నిర్వహించగా తొమ్మిది మందికి కంటి పరీక్షలతో పాటు ఆపరేషన్లకు ఎంపికైనట్టు వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ తెలియజేశారు. వీరిని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించి శస్త్రశికిత్సలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆప్తాలిక్ అధికారి జీ వసంతరావు మాట్లాడుతూ గ్లకోమా సమస్యలు దాని నివారణ పై పలు సూచనలు సలహాలు అందించారు .కార్యక్రమంలో సామాజిక ఆసుపత్రి వైద్యాధికారిణి పుష్పలత పర్యవేక్షక సహాయకులు భవాని క్యాంపు కోఆర్డినేటర్ సురేషు కంటి రోగులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అనూహ్య స్పందన

<u>విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్</u>

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్యస్పందన లభించిందని కళాశాల జేకేసి కోఆర్డినేటర్ డాక్టర్ జి .ఈరన్న గారు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ .కేశవరావు అధ్యక్షతన జరిగింది. ఈ




సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు .జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి .ఈరన్న మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 154 కు పైగా నిరుద్యోగులు హాజరయ్యారని వారిలో 41 దివిస్ లేబరేటరీ కి సెలెక్ట్ అయ్యారని తెలిపారు. డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డి.అరుణ గారు, మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని జాబ్ మేళాలను ప్రతీ నెల నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వీటిని వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి ప్లేస్మెంట్ ఆఫీసర్ టి భాస్కరరావు, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ యంగ్ ప్రొఫెసర్ యశ్వంత్, వైస్ ప్రిన్సిపల్ కే వాసుదేవరావు, అధ్యాపకులు డాక్టర్ వి సుధీర్, సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్ శ్రీలక్ష్మి , డి లక్ష్మణ్, కె అప్పలరాజు, డీ హైమవతి , డీ రామకృష్ణ, పీడీ శివకుమార్, కె .భాస్కరరావు, మరియు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు

# సూచనలు ఇవ్వండి

## రాజకీయ పార్టీలకు విడివిడిగా లేఖలు పంపిన ఎన్నికల సంఘం : జిల్లా కలెక్టర్

<u>విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్</u>

ఈఆర్వో, డీఈవో, సీఈవో స్థాయిలో పరిష్కారంకాని ఏవైనా సమస్యలపై భారత ఎన్నికల సంఘానికి నేరుగా సూచనలు ఇవ్వొచ్చని, ఈ మేరకు జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలకు ఆహ్వానం తెలుపుతూ ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు సూచనలను అందజేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పరం అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో చర్చించేందుకు కూడా యోచిస్తోందని వెల్లడించారు. వివిధ స్థాయిల్లో పెండింగ్ సమస్యలనూ తమ దృష్టికి తీసుకురావాలని కోరినట్లు గుర్తు చేశారు. రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సంభాషణలు నిర్వహించాలని, అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలకు లోబడి కచ్చితంగా పరిష్కరించాలని, మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యలపై ఎన్నికల సంఘానికి నివేదికను సమర్పించాలని గత వారం జరిగిన ఈసీఐ సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలు, డీఈవోలు, ఈఆర్వోలను ఆదేశించినట్లు కలెక్టర్ వివరించారు. ఈఐసీ కల్పించిన ఈ అవకాశాన్ని ముందస్తుగా ఉపయోగించుకోవాలని రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా కోరిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో దోహదపడే వివిధ చట్టాల భాగస్వామ్యాన్ని, ఆవశ్యకతలను కూడా రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రస్తావించినట్లు వివరించారు.



## 2013 భూ సేకరణ చట్టం ప్రకారం

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సిందే..

## ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ..




<u>శృంగవరపుకోట, మార్చి 12, మేజర్ న్యూస్</u>

2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమిని కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. సిపిఎం తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలకేంద్రంలో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అదేవిధంగా పట్టణంలోని జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన స్థానికులు సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర బృందానికి వారి సమస్యలు చెప్పుకున్నారు. ఈ సమస్యలపై సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ పెందుర్తి నుంచి మండలంలోని బొడ్డవర వరకు నాలుగు లైన్ల రహదారిగా విస్తరించబోతున్న 516 బి జాతీయ రహదారి నకు మండలంలోని రెండు చోట్ల బైపాస్ రోడ్డు వేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఈ బైపాస్ రోడ్ లో సుమారు 33 ఎకరాలు భూమిని పేద రైతులు కోల్పోతున్నారు ఇప్పటికే అదే పేద రైతుల భూముల్లో నుంచి పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి సర్వేలు చేపట్టారని పేద రైతులకు ఉన్న కాస్తంత జిరాయితి పల్లపుభూమిని ప్రభుత్వం రైతుల అనుమతి లేకుండా బలవంతంగా తీసుకోవాలని చూస్తున్నారని రైతన్నలంతా అభివృద్ధికి వ్యతిరేకంకాదు భూములను కోల్పోతున్న పేద రైతన్నలకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఐదు రెట్ల పరిహారం చెల్లించాలని, అదేవిధంగా 2013 భూసేకరణ చట్టంలో ఉన్నటువంటి నిబంధనలను పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు ఉల్లంగిస్తూ రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఈ ధోరణి సరి అయినదికాదని సిపిఎం పార్టీగా పాలకప్రభుత్వాలకు, అధికారులకు తెలియజేస్తున్నామని ప్రస్తుతం విశాఖ నుంచి అరకు వెళ్లే ప్రధాన రహదారి బ్రిటిష్ కాలంలోనే సుమారు 108 అడుగులు వెడల్పు రోడ్డుని మినహాయించారని కానీ నేడు ఆ రోడ్డు ఆక్రమాలకు గురైందని, ఆక్రమణలు తొలగిస్తే బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం రైతుల నుండి భూములు తీసుకోవలసిన అవసరం ఉండదని 33 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయవలసిన అవసరము రాదని ఈ డబ్బంతా ప్రభుత్వానికి నిరుగుతుందని అటు రైతులకు కూడా ఉపశమనం కలుగుతుంది కాబట్టి ప్రస్తుతం ఉన్న పాత రోడ్డు నే వెడల్పు చేసి ఆక్రమణలను తొలగించాలని దానివలన ఇటు రైతులకు అటు ప్రభుత్వానికి మేలు జరుగుతుందని అలా కాకుండా రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకోవాలని చూస్తే మరో తోటపల్లి పోరాటాన్ని చవిచూస్తారని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి తాసిల్దార్ అరుణ్ కుమార్ కి వినత పత్రాన్ని అందజేశారు. అనంతరం పట్టణంలని దేవి కూడలి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లాలోనే అతిపెద్ద రెండవ లే అవుట్ గా వేసిన జగనన్న కాలనీలో ఉన్న ప్రజలు అనేకసమస్యలతో సతమతమవుతున్నారని ప్రస్తుతం ఆ కాలనీలో రోడ్డు సౌకర్యాలు, డ్రైనేజీ కాలువలు, త్రాగునీరు వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని ఇంటింటి కొలాయి పాయింట్లు ఇచ్చారే తప్ప గుక్కెడు త్రాగునీరు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని లేని యెడల దశలువారీగా ప్రజానీకాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేపడతామని అలాగే ఈ సమస్యలపై ఈనెల18.19.20తేదీల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై తాసిల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించు ధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పూర్వ ఐద్వా సంఘ నాయకులు టి.అన్నపూర్ణ, సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ, పార్టీ సభ్యులు సి.హెచ్.ముత్యాలు, ఎస్ అర్జున్, రైతులు పి.సూరిబాబు, ఎం.సత్యారావు, పి.రమణ, పి.కృష్ణ, ఎం.రాంబాబు, డి.జగ్గారావు మరియు రేగ పుణ్యగిరి గిరిజనులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

<u>అరకులోయ, మార్చి12, మేజర్ న్యూస్:</u>

అరకులోయ అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గిరిజనులు,అభిమానులు ఉత్సాహంగా జరుపుకున్నారు.వైసిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద గల దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ప్రధాన రహదారి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి శుభాకాంక్షలు తెలిపారు.జగన్ జిందాబాద్ అనే కార్యకర్తల నినాదాల నడుమ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొనసాగాయి.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 వసంతాలు పూర్తిచేసుకుని నేడు 15వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని ఆయన చెప్పారు.జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుంచి శ్రమించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శెట్టి. రోషిణి, ఎంపీపీ రంజపల్లి.ఉషారాణి,వైస్ ఎంపీపీ రామన్న,గన్నెల,పెదలబుడు ఎంపీటీసీలుఎం. లలిత,శత్రుగున్,పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.సుస్మిత,బీసీ సెల్ అధ్యక్షుడు గెద్దం.నరసింగరావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు స్వాబి.రామ్మూర్తి, వైసిపి సీనియర్ నాయకులు శెట్టి.అప్పాలు,కమ్మిడి అశోక్,దురియా.ఆనంద్ కుమార్, బాలరాజు, పాంగి.పరశురాం, పల్టాసింగి.విజయ్ కుమార్,శెట్టి.వెంకట్రావు, సంపత్ కుమార్, రామారావు, పాంగి,చిన్నారావు,కిల్లో.రాజా రమేష్ బోస్, హెచ్. బి. అప్పలరాజు,మాధురి శివ,చాణిక్య, విజయ్ కుమార్,నాగేశ్వరరావు,పెట్టెలి.సుక్ర, రాజ్ కుమార్, బాక.సింహాచలం,కిముడు.హరి,బుటికి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్టీ జాబితాలో బోయ వాల్మీకులను చేర్చవద్దు

<u>అరకులోయ, మార్చి 12, మేజర్ న్యూస్:</u>

లోక్ సభ సమావేశంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర మెహబూబ్ నగర్ బిజెపి ఎంపి డీకే.అరుణ వ్యాఖ్యానించడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర,అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో బోయ వాల్మీకులను చేర్చి ఆదివాసులకు అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మైదాన ప్రాంతం బోయ వాల్మీకులను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎస్టీలతో జత చేయడం ఎంతవరకు సబమని వారు ప్రశ్నించారు.ఎస్టీ జాబితాలో బోయ వాల్మీకులను చేర్పించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే విషయంలో బిజెపి,టిడిపి,వైసిపి ఒకే విధానాన్ని అమలు చేస్తున్నాయని వారు విమర్శించారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరడంలో అర్థం లేదన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు సంక్రమించిన చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులకు ఏ విధంగా గృహాలు మంజూరు చేస్తారని ఎమ్మెల్యేని సురేంద్ర,బాలదేవ్ ప్రశ్నించారు.స్వప్రయోజనాల కోసం ఎమ్మెల్యే చట్టసభలో ఈ తరహా ప్రతిపాదన పెట్టడం తగదన్నారు.తల్లిపాలు తాగి రొమ్ముకు గుద్దినట్టుగా గిరిజనుల ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికైన మిరియాల శిరీష తోటి గిరిజనుల జీవితాలను నాశనం చేయడానికి పూనుకోవడం మంచిది కాదని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హితవు పలికారు.



# దంతేశ్వరీ మాత హెూళి పండుగ సంబరాలు 14న



<u>విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్</u>

గురుద్వార జంక్షన్ వద్ద నున్న శ్రీ జయ దుర్గా దంతేశ్వరీ దేవి ఆలయంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ వ్యవస్థాపకులు సురేష్ చెప్పారు. ప్రతి ఏడాది వలె ఈ ఏడాది మార్చి 14న దంతేశ్వరీ మాత హెూళి పండుగ జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి అమ్మవారి పూజా కార్యక్రమములు ప్రారంభమవుతాయిని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు గాయత్రి హెూమము జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటల 30 నిముషాలకు హెూలీ పండుగ సంబరాలు ప్రారంభం అవుతాయిని 6 గంటలకు అమ్మవారి ఊరేగింపు జరుగు తుందన్నారు. రాత్రి అమ్మవారికి మంగళ హారతి జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృప పొందాలన్నారు.

# వండర్ లాబ్స్ ఆధ్వర్యంలో చర్మ సంరక్షణ అవగాహన శిబిరం

<u>విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్</u>

బేబీ కేర్ బ్రాండ్ అయిన జాన్సన్స్ బేబీ, వండర్ లాబ్స్పేరిట మెగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఇంటరాక్టివ్, అనుభవపూర్వక కార్యక్రమంలో 2,000 మంది పైగా మాతృమూర్తులు (ఇన్-పర్సన్, వర్చువల్గా), నిపుణులు, దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారని మీడియా ప్రతినిధి తెలిపారు. శిశువుల చర్మానికి సంబంధించిన శాస్త్రీయత, అలాగే మొదటి రోజు నుంచే శిశువుల చర్మ సంరక్షణలో సహాయపడే జాన్సన్స్ బేబీస్ వినూత్న ఫార్ములేషన్స్ గురించి అనుభవపూర్వకంగా తెలుసుకున్నారనిఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారన్నారు. జాన్సన్స్ బేబీస్ ఫార్ములాలకు మూలస్తంభాలైన దశాబ్దాల సైన్స్, పరిశోధనల గురించి తెలుసుకున్నారని అలాగే జాన్సన్ బేబీ ప్రోడక్టుల తయారీ గురించి, అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేసే ముడిపదార్థాల గురించి అర్థం చేసుకున్నారని. వివిధ జాన్సన్స్ బేబీ ఉత్పత్తుల గురించి వివరంగా తెలుసుకున్నారన్నారు. వండర్ లాబ్స్ కార్యక్రమంలో శిశు చర్మానికి సంబంధించిన శాస్త్రీయతపై 15 ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ ప్రయోగాలు నిర్వహించబడ్డాయని అలాగే, శిశువుల యొక్క విభిన్నమైన చర్మ సంరక్షణలో నిరంతరాయంగా ప్రమాణాలను నెలకొల్పుతున్న జాన్సన్స్ అత్యుత్తమ ఉత్పత్తుల శ్రేణి వెనుక శాస్త్రీయత గురించి వివరించబడిందన్నారు శిశువు కళ్లకు ఇబ్బంది కలగకుండా సంరక్షించే అధునాతన సాంకేతికత అయినఫార్ములా,అలాగే ఒకవైపు శిశువు చర్మపు సహజసిద్ధమైన పీ హెచ్,తేమను కాపాడుతూనే, మరోవైపు చర్మంలోకి చొచ్చుకుపోకుండా సమర్థవంతంగా శుభ్రపర్చే పెద్ద మిసెల్స్ మొదలైన ఆవిష్కరణలు వీటిలో ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు కూడా పాల్గొన్నారని కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ అండ్ నియోనేటాలజిస్ట్ డాక్టర్ సగుల్ రామానుజ ముగునాథన్, బసవేశ్వర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శాలిని తదితరులు పాల్గొన్నారన్నారు.

## రాధా గోవిందస్వామి ఆలయం

# డ్రోన్ వ్యూ

<u>మెలియాపుట్టి. మార్చి 12. మేజర్ న్యూస్ :</u>

శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండల కేంద్రం లోని శ్రీ రాధాగోవింద స్వామి ఆలయంలో ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు డోలో యాత్ర ఉత్సవాలు వైభవముగా నిర్వహిస్తారు. డోలోయాత్రకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు. శ్రీకృష్ణుని ఆలయంగా పేరొందిన ఈ ఆలయంలో జరగనున్న డోలో ఉత్సవానికి శ్రీకాకుళం జిల్లా నుండి,ఒడిశా నుంచి కూడా భక్తులు తరలివస్తారు. ఆలయ అర్చకులు గోపీనాథ్ రథో , గోకుల కృష్ణారథో, సత్యనారాయణ రథో ఆధ్వర్యంలో స్వామివారికి డోలోత్సవాలు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ ,ప్రత్యేక పూజలు ధూప దీప నైవేద్యాలు నిర్వహిస్తారు. 13వ తేదీ గురువారం రాత్రి స్వామివారికి గ్రామములో తిరువీధి నిర్వహించి అనంతరం మగ దహన కార్యక్రమం అర్చకులు నిర్వహిస్తారు. ఆరోజు రాత్రి ఆలయంలో వేలాదిమందికి అన్న సమారాధన నిర్వహిస్తారు. 14వ తేదీన డోలో పౌర్ణమి, డోలో మండపం వద్ద స్వామివారికి పంచాంగ శ్రవణం స్వామివారికి ఉయ్యాల సేవలు అత్యకులు నిర్వహిస్తారు. 15వ తేదీన మహేంద్ర తన అనేది లో స్వామివారికి చక్ర స్నానము, హెూలీ పండుగ నిర్వహిస్తారు. 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు గర్భాలయంలో శ్రీ రాధా గోవిందస్వామి భక్తులకు రాజ వేసధారణతో భక్తులకు దర్శనాలు ఇస్తారు. పర్లాకిమిడి (ఒడిస్సా) మహారాజ వంశీకులు 14వ తేదీన వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.



# అంధకారంలో ఆంధ్రప్రదేశ్..

**చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేష్టలకు ప్రజలే బుద్ధి చెబుతారు - దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా 'వైసీపీ ఆవిర్భావ దినోత్సవం'**

**- వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్

వెన్నుపోటు చంద్రబాబు,రాజకీయ వికలాంగుడు పవన్ కళ్యాణ్ పిచ్చి చేష్టలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్ళిపోతుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. విశాఖపట్నం జిల్లా దక్షిణ నియోజకవర్గంలో గల 29వ వార్డు జగదాంబ జంక్షన్ వైయస్సార్ విగ్రహం వద్ద వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ ఎమ్మెల్యే, దక్షణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, జాన్ వెస్లీ, కొండా రాజీవ్ గాంధీ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. అనంతరం మహిళలకు పేద చీరల పంపిణీ చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్ల లో వైయస్సార్సీపీ ప్రజల తరఫున ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు రామరాజ్యాన్ని అందించిన చరిత్ర వైసీపీ ది మాత్రమేనన్నారు. వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా పార్టీని స్థాపించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ నందించారన్నారు. జత కట్టకపోతే ఎమ్మెల్యే కూడా అవ్వలేని పవన్ కళ్యాణ్, కుటిల రాజకీయాల చేసే చంద్రబాబు నేడు పచ్చి అబద్ధాలతో జగన్మోహన్ రెడ్డిని, ప్రశ్నించే వైసిపి శ్రేణులపై కక్ష సాధింపు చర్యలు చేయడం దుర్మార్గమన్నారు. నిజంగా దమ్ముంటే జగన్మోహన్ రెడ్డిలా ఇచ్చిన హామీలను, యువతకు రైతుకు మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ అమలు చేసి మాట్లాడాలని హితవు పలికారు. నేడు "యువత పోరు" కార్యక్రమం అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో విజయవంతంగా జరిగిందన్నారు. రూ.3000 నిరుద్యోగ భృతి, యువతకి ఉద్యోగ అవకాశాలుతో పాటు, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగ యువత ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సౌత్ వార్డు ప్రెసిడెంట్స్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సౌత్ వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితంగా రంగుల హెూళీ నిర్వహిద్దాం..

- ఏపీ కో-కన్వీనర్ విశాలాక్షి



విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్

పర్యావరణ హితంగా రంగుల హెూళీ నిర్వహిద్దాం అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ విశాలాక్షి పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని ఆస్క్ ఫౌండేషన్ కార్యాలయం లో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన, బారలోహాలతో కూడిన రంగులు వినియోగించవద్దన్నారు. ప్రకృతి ఆధారిత రంగులతో హెూళీ నిర్వహిద్దాం అన్నారు.మనోబందు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బి. రామకృష్ణరాజు మాట్లాడుతూ మానసికంగా అనారోగ్యం తో బాధపడుతున్న వారు ఎవరూ రోడ్లు మీద ఉండరాదు అన్నారు. తమ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు వందల మందిని వైద్యశాల కు తరలించామని, ఆరోగ్యం మెరుగు పడిన తర్వాత తమ కుటుంబాలకు అప్పజెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఎన్ జి ఒ స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రజ్ఞాన్ కుమార్, బాలవికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు విభిన్న సంస్థల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

## రెల్లి వర్గానికి న్యాయం చేయాలి

**ఎస్సీ వర్గీకరణపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్**



విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్

ఎస్సీ వర్గీకరణలో రెల్లి వర్గానికి అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాన రవి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలోనే వర్గీకరణలో అన్యాయం జరిగిందని, ఇప్పుడు అదే పరిస్థితి కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రెల్లి వర్గానికి కేవలం 1% రిజర్వేషన్ కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇది రాజ్యాంగబద్ధంగా సరికాదని ఆయన పేర్కొన్నారు. 2024 ఆగస్టులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ నియమాలను పాటించడం లేదని, దశాబ్దాలుగా ఎస్సీ వర్గంలో ఉన్న రెల్లి వర్గానికి జరుగుతున్న అన్యాయం తక్షణమే సరిచేయాలని డిమాండ్ చేశారు.

**వర్గీకరణ కాదు వక్రీకరణ!..**

ఈ సమావేశంలో మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సురేంద్ర మాట్లాడుతూ, "ఇది వర్గీకరణ కాదు, వక్రీకరణ! గతంలో 1% రిజర్వేషన్ కారణంగా మేము నష్టపోయాం. ఇప్పుడు కూడా ప్రభుత్వం అదే వైఖరి కొనసాగిస్తే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. విశాఖ జిల్లాలో పారిశుద్ధ్య కార్మికులు సహాయ నిరాకరణకు కూడా వెనుకాడబోరని స్పష్టం చేశారు.

**ప్రభుత్వానికి కఠిన హెచ్చరిక**

కులాల సంఖ్యాబలంపై ఆధారపడే రాజకీయ పార్టీలు, ఎస్సీ వర్గీకరణ అమలును కష్టతరం చేస్తున్నాయని కొట్నాన రవి మండిపడ్డారు. వన్ మాన్ కమిషన్ ఇచ్చిన సిఫారసులు అయోమయంగా మారాయని, రెల్లి వర్గానికి జరిగిన అన్యాయాన్ని సరిచేసే విధంగా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ముఖ్య నాయకులు సురుపల్లి మోహన్ కుమార్, ఆకుల చందు, కొప్పుల అప్పారావు, లోకొండ అప్పారావు, పిన్నింటి రాజు, మజ్జి రాజు, బొమ్మాలి ఆనంద్, పిన్నింటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బైక్ ర్యాలీ, ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయాలి

**అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ**




అనకాపల్లి ప్రతినిధి మార్చి 12 మేజర్‌న్యూస్

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో గురువారం జరిగే బైక్ ర్యాలీని, 14న జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అనకాపల్లి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్కి ) కోరారు. పట్టణంలోని రింగ్రోడ్డులో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ స్థాపించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా 14వ తేదీన కాకినాడ వద్ద ఉన్న చిత్రాడలో జరిగే వ్యవస్థాపక దినోత్సవంకి ఇ క్కడి నుండి పెద్ద ఎత్తున వాహనాల్లో బయల్దేరి వెళ్ళటం జరుగుతుందన్నారు. కార్యకర్తలు అభిమానులు పేర్లు నమోదు చేసుకుని వ్యవస్థాపక దినోత్సవంనకు బయలుదేరాలని విజ్ఞప్తి చేశారు.తొమ్మిది గంటలకు అనకాపల్లి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం వాహనాల్లో తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. బస్సులు కార్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే గురువారం పార్టీ కార్యాలయం వద్ద నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు .ఈ ర్యాలీలో కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. అభిమానులు కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.. ప్రతి గ్రామంలో జెండా పండుగ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూలం గోపి తాడి రామకృష్ణ కర్రి సత్యనారాయణ సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు

## అనకాపల్లిలో వజ్రాభరణాల ఎగ్జిబిషన్

**2 రోజులు డైమండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్**



అనకాపల్లి, మార్చి 12, మేజర్‌న్యూస్:

ప్రముఖ వజ్రాభరణాల వ్యాపార సంస్థ వసుందర జ్యూయలరీ ఆధ్వర్యంలో వజ్రాభరణాల అమ్మకాల ఎగ్జిబిషన్ బుధవారం స్థానిక విజయా రెసిడెన్సీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, ప్రముఖ డాక్టర్ హారికా ముఖ్య అతిధులుగా పాల్గొని ఎగ్జిబిషన్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ఇప్పటివరకు స్వర్ణా భరణాలు మాత్రమే చూశామని, మొట్ట మొదటి సారిగా అనకాపల్లిలో వజ్రాభరణాలు ఎగ్జిబిషన్ వసుందర జ్యుయలరీ ప్రతినిధులు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ఈ ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం వసుందర జ్యుయలరి వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీదేవి మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా కొనుగోలు చేసిన వారికి ఒక లక్కీ కూపన్ ఇవ్వడం జరుగుతుందని ఈ లక్కీ డిప్ లో గెలుపొందిన వారికి ఒక డైమండ్ రింగ్ బహుమతిగా అందజేస్తామన్నారు. అలాగే ఉమెన్ సపోర్ట్ ఉమెన్ అనే కాన్సెప్ట్ తో ఈ వసుంధర వజ్రాభరణాల ఎగ్జిబిషన్లో ప్రముఖ డిజైనర్ శిరీష చౌదరి సిరి అటెలియర్ అనే పేరుతో నిర్వహించిన మహిళలకు సరికొత్త డిజైన్లతో వస్త్రాభరణాల ప్రదర్శన స్టాల్ ఆకర్షణగా నిలిచింది.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 12, మేజర్‌న్యూస్



స్థానిక మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్‌లో వున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విశాఖ జిల్లా వాలంటీర్ల విభాగ అధ్యక్షులు పీలా ప్రేమ్ కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వర్గీయ వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మల్ల విజయ ప్రసాద్, తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు పెర్ల విజయ్ చంద్ర, బొల్లవరపు జాన్ వెస్లీ, పార్టీ ముఖ్య నాయకులు డాక్టర్ జహీర్ ఆహ్మద్, వుడా మాజీ ఛైర్మన్ రవి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నడింపల్లి కృష్ణంరాజు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవాస్తవ, జిల్లా పార్టీ ఆధికార ప్రతినిధి బింగిహరి కిరణ్‌రెడ్డి, డా.మంచా నాగ మల్లీశ్వరి, అనుబంధ విభాగ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, బోని శివ రామకృష్ణ, బొండా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో ప్రాకార సేవ



అనకాపల్లి, మార్చి 12, మేజర్‌న్యూస్:

స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ్మహెూత్సవంలో భాగంగా దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, గిరిబాబు ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలతో బేడా మండపం చుట్టూ ఊరేగిస్తూ నలుదిక్కులా కొలువై ఉన్న అష్టదిక్పాలకులను పూజిస్తూ హెూమగుండం నుండి తీసిన అవిశ్శును, నైవేద్యాన్ని పానీయం సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు కార్యనిర్వాహణాధికారి టి రాజ సులోచన, పులకండం ప్రసాద్, పులకండం రాజేష్, ధర్మకర్తలు గోలి మురళి, అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం తప్పదు : సీపీఐ




విశాఖపట్నం, మార్చి 12, మేజర్ న్యూస్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ కార్యదర్శి ఎం పైడిరాజు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పేదలు బుధవారం విశాఖ సీతమ్మధారవద్ద తహసిల్దార్ కార్యాలయం ఎం రమేష్ కి మరుపల్లి పైడ్రాజు పాత్ర పిల్లి చంద్రశేఖర్. పడాల గోవింద్ ద్వారా వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా హామీ అమలుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.20 లక్షల కోట్ల భారీ బడ్జెట్లో ఇళ్ల స్థలాల కోసం నిధులు కేటాయించలేదని, కనీసం 10 వేల కోట్ల రూపాయలు దీనికి కేటాయించాలని, ఈ బడ్జెట్ సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకోవాలని, లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పోరాటం చెయ్యడానికి వెనుకాడమని హెచ్చరిం చారు. టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారులకు 25వేలు, 35వేలు, 50వేలు, ఒక లక్ష చొప్పున కట్టారని, టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి, మౌలిక సదుపాయాలు సమకూర్చి లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తాసిల్దార్లకు కలెక్టర్లకు దరఖాస్తులను అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా వేలాది మంది పేదలు దరఖాస్తులు అందజేశారని తెలిపారు.ఇంకో పక్క జగన్ మోహన్ రెడ్డి ప్రచార అఆర్భాటంతో 35 లక్షలు మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని చెపుతున్నా నివాశాలకు 50 కీ మీ దూరంగా వర్షాలు వస్తే కొట్టుకుపోయేవి ఎందుకు పనికిరాని ఇచ్చి గొప్పగా చేసామని చెప్పుకుంటున్నారన్నారుచంద్రబాబు కూటమి ప్రభుత్వం పట్టణాలలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పి ఊరికి దూరంగా గ్రామాల్లో ఇస్తే మూడు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వం భూములు లేవని చెపుతున్నారని వేల ఎకరాల భూములు కబ్జాదారుల కోరల్లో ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు షేక్ రహిమాన్, జి.ఎస్.జె. అచ్యుత్‌రావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్ నెయ్యల నాగభూషణం, వాసపల్లి.నలయ, ఏఐవైఎఫ్ నాయకులు ఎన్.మధు రెడ్డి, ఆర్.అశోక్, అడ్డూరు.శంకర్రావు, లంక గోవిందా, లక్ష్మణ్ రెడ్డి, పార్టీ తదితరులు పాల్గొన్నారు.